స్థాపితము 1926 రిజిష్టర్ నెం.-92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 165 * హైదరాబాదు 22—6—1963 శనివారము * 4 పేజీలు 7 నయాపైసలు

పిఠాపురం చక్కెర మిల్లు పోలీసువర్గాన్ని మోసగించిన నేరస్తుని అరెస్టు

వాకిడాడ, జూన్ 21

పిఠాపురం చక్కెర ఫ్యాక్టరీ పోలీసువర్గానికి గత రెండేళ్లలో సుమారు 60 వేలవరకూ మోసగించిన అంతర్రాష్ట్ర నేరస్తుడు నట్వర్ లాల్ అను నిహారియుని పాట్నాలో అరెస్టు చేసి బందోబస్తుతో బాటి వాడకు తెచ్చారు. నిన్న ఆ నేరస్తుని వాకిడాడ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.

నట్వర్ లాల్ మునుపు అనేక నేరాల సందర్భంగా దేశంలో అనేక ప్రాంతాలందు శిక్షలనుభవించాడు.

102270

బ్రహ్మపుత్ర వరద ముట్టం పెరుగుదల

ప్రమాద సూచిక దాటి 8 అంగుళాలు పెచ్చిన స్థితి

గౌహతి, జూన్ 21: బ్రహ్మపుత్రానది వరద నీటిమట్టం ఈ ఉదయం ఇక్కడ ప్రమాద సూచికను దాటి సాయంత్రానికి 8 అంగుళాలు అదనముగా పెచ్చింది. అస్సాంలో గత ఐదు దినాలుగా కురుస్తున్న వర్షాలు కురుస్తున్నందున నదులన్నీ వరదతో పొర్లుకుతున్నాయి. భూటాన్ ప్రాంతంలో అధిక వర్షాలవల్ల అస్సాం నదుల ఎగువ ప్రదేశాలలోని ఉపనదులన్నింటా వరదలు వచ్చాయి. 20 వేలమంది నిరాశ్రయులై నట్లు నౌగాంగ్ నుండి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

నిర్బంధ డిపాజిట్లపథకం పేదవర్గాలవారి మేలుకే

పాకిస్తాన్‌తో ఆయుధాల దొంగవ్యాపారం

గ్వాలియర్, అమృతసర్‌లో అరెస్టులు

అమృత్‌సరు, జూన్ 21

ఇండియా- పాకిస్తాన్ సరిహద్దుల ద్వారా దొంగతనముగా ఆయుధాలు చేరవేసి దొంగవ్యాపారం సాగించి లాభాలార్జించే ఒక ముఠాను కనుగొన్నట్లు అమృత్‌సరు పోలీసులు నేడు వెల్లడించారు. ఈ సందర్భంగా నల్గురు అరెస్టు చేయబడ్డారు, ఒక రైఫిల్ ఆరురివాల్వర్లు వారివద్ద దొరికాయి.

విదేశాల్లో తయారైన ఆయుధాలు ఫిస్తోళ్ళు, రైఫిళ్ళు మున్నగునవి లైసెన్సులేకుండా ఉంచుకున్నారు ఒక నిర్ణీత తేదీల్లోగా లైసెన్సు పొందడానికి సౌకర్యంకల్పిస్తూ పంజాబ్ ప్రభుత్వం ఇటీవల అవకాశమిచ్చింది. ఈ అవకాశాన్ని కొందరు ఆయుధాల దొంగవ్యాపారానికి వినియోగించుకొని పాకిస్తాన్‌కు ఆయుధాలు చేరవేసి అమ్ముకుంటున్నట్లు తైటపడింది.

అరెస్టయినవారిలో ఇద్దరు గ్వాలియరులో అరెస్టయ్యారు. దొంగవ్యాపారానికి తాము ఆయుధాలను వాయవ్య సరిహద్దు రాష్ట్రంనుండి సంపాదించే వారమనీ లాహోరులోని ఒక దొంగవ్యాపారస్తుడు అవి సరఫరా చేసేవాడనీ అరెస్టయినవారు తెలియజేశారు.

సమితి ప్రత్యేకరాజకీయ వ్యవహారాల అండర్ సెక్రెటరీ

యుగోసావ్ అభ్యర్థి

డాక్టర్ ప్రోటిచ్ నియామకం

న్యూయార్క్, జూన్ 21

సమితి ప్రత్యేక రాజకీయ వ్యవహారాల అండర్ సెక్రెటరీగా ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు చెందిన కీర్తిశేషులు ఒమార్ లాప్తా స్థానే యుగోస్లావియా దేశానికి చెందిన డాక్టర్ డ్రాగోస్లా ప్రోటిచ్‌ను సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నియమించారు.

ప్రత్యేక రాజకీయ వ్యవహారాల మరో అండర్ సెక్రెటరీ డాక్టర్ రాల్ఫ్‌బంచ్ కాంగోలో సమితికార్యకలాపాల నిర్వహణకు ఉథాంట్ నియోగించారు. ట్రస్టీషిప్ మరియు వలస ప్రాంతాల సమాచార అండర్ సెక్రెటరీగా డాక్టర్ ప్రోటిచ్ స్థానే నైజీరియా ప్రతినిధి గాడ్ ఫ్రే. కె. జె. ఆమెచి నియమింపబడినారు.

వచ్చేనెలలో కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

జార్ఖండ్ పార్టీ లీనీకరణ ఒప్పందం ధృవీకరణకై

పాట్నా, జూన్ 21

కాంగ్రెసులో జార్ఖండ్ పార్టీ లీనీకరణను గురించి నిన్న రాంచీలో జరిగిన ఒప్పందాన్ని ధ్రువీకరించేనిమిత్తం కాంగ్రెసు కార్యవర్గం వచ్చే నెలలో సమావేశమౌతుంది.

నేడీ విషయాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య విలేఖరులతో ముచ్చటిస్తూ వెల్లడించారు. నేడే ఆయన రాంచినుండి ఇక్కడికివచ్చి ఢిల్లీకి వెళ్ళిపోయారు.

కాంగ్రెసులో జార్ఖండ్ పార్టీ లీనీకరణసంఘటన దేశమందుభావైక్యతా నిర్మాణానికి ఒక స్వర్ణఫలకమనటిదని శ్రీ సంజీవయ్య వ్యాఖ్యానించారు. ఈ లీనీకరణ సందర్భంగా బిహార్ మంత్రివర్గపునర్నిర్మాణ మున్నగు అంశాలు బిహారు ముఖ్యమంత్రి, జార్ఖండ్ పార్టీ నాయకులమధ్య సాగగలవని కాంగ్రెసు అధ్యక్షుడు తెలియబరిచారు.

కొత్త పోప్ ఆరవపాల్

వాటికన్ సిటీ, జూన్ 21

కార్డినల్ జియొవనీ బాటిస్టా మోంటినీ [65] నేడు కొత్త పోప్ ఆరవపాల్‌గా ఎన్నికయినారు. పదవీ స్వీకారోత్సవం జూన్ 29న జరుగుతుంది.

ఇటలీలో కార్మికుల ఆర్చిబిషప్‌గా ఖ్యాతిగాంచిన ఆరవపాల్ 1955 నుండి మిలాన్ ఆర్చిబిషప్‌గా ఉన్నారు. ఆయన రోమన్ కాథలిక్ చర్చివర్గాలలో ప్రధాన నాయకుడుగా ప్రగతి పరిశీలుడుగా భావించబడుతున్నారు.

నూతన పోప్ ఎన్నికకు చిహ్నంగా వాటికన్ ప్రాసాదం చిమ్నీ నుండి తెల్లటిపొగ నేడు వెల్వడింది. సంప్రదాయం ప్రకారం కార్డినల్స్ బ్యాలట్ పత్రాలు కాల్చడం ద్వారా ఈ పొగను విడుదలచేస్తారు. ఆ మంటలో గడ్డి వేసినంతసేపు పొగనల్లగా వస్తుంది, అంటే ఎన్నిక జరుగలేదన్న మాట. ఎన్నిక జరిగితే తెల్లనిపొగ విడుదలవుతుంది.

ఎన్నిక అనంతరం పోప్ పాల్ సెయింట్ పీటర్స్ బాల్కనీ నుండి భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5-30లకు దర్శన మిచ్చారు.

పోప్ పాల్ ప్రపంచంలోని 500 మిలియన్ల రోమన్ కాథలిక్కులకు మతాధిపతిగా ఉంటారు.

మహబూబ్ నగర్ సాంద్ర ఎరువుల పథకం అమలుకు ఒకటిన్నర లక్షలు మంజూరు

మహబూబ్‌నగర్, జూన్ 21

సాంద్ర ఎరువులపథకం అమలుపరచడానికి గాను 1963 - 64 వ సంవత్సరంలో సమితులకు రు. 1,45,000, సమితి ప్రాంతాలు కానట్టివాటికి 15 వేలు రూపాయలు పంపిణీ చేయడానికై మంజూరుచేసినట్టు మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తు స్థాయీసంఘము సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ గులాం దస్తగీరు ఖురేషి చెప్పారు.

ఈనెల 18 వ తేదీన కలెక్టరు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.

మన్సాపాడ్, రేవల్లిబ్లాకులకు 15,930 రూపాయలు కేటాయించబడినాయనీ కలెక్టరు తెలిపారు.

వనపర్తిబ్లాకు రు. 12,744 అడ్డాకుల, దేవరకొండ బ్లాకు ఒక్కంటికి 9,558 రూపాయలుమంజూరైనాయి.

మహబూబ్‌నగరు, జడ్చెర్ల, కొండదుర్గు. విజనపల్లి బ్లాకులు ఒక్కొక్కంటికి 6372 రూపాయలు మంజూరయినాయి.

మక్తాల్, ధన్వాడ, షాద్‌నగరు, ఐజీ బ్లాకులు ఒక్కొక్కంటికి 4,779 రూపాయలు; ఆత్మకూరు, అచ్చంపేట కల్వకుర్తి, ఆమన్‌గల్, గద్వాల్ బ్లాకులు ఒక్కొక్కంటికి 3816 రూపాయలు మంజూరైనవి.

మన్ననూరు బ్లాకుకు 1630 రూపాయలు మంజూరైనవి.

ఈ బ్లాకులకు కేటాయించినమొత్తాలను సెప్టెంబరు 15 వ తేదీలోగా సాంద్ర ఎరువుల పథకం అమలుపరచడానికై వినియోగించాలనీ కమిటీ నిర్ణయించింది.

ప్రథమ రష్యన్ వ్యోమగామి మహిళ కుమారి వాలెంటినా తెరెష్కోవా

ఇటలీలో క్రొత్త మంత్రి మండలి నిర్మాణ ప్రయత్నం

రోమ్, జూన్, 21

ఇటాలియన్ నేషనల్ అసెంబ్లీ అధ్యక్షులు సిగ్నర్ గైవానీలోనే క్రొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటుచేయడానికి అంగీకరించారు.

సిగ్నర్‌లో నేను నిన్న ప్రెసిడెంట్ ఆంటోనియోసెగ్ని ఆహ్వానించి క్రొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరారు.

సిగ్నర్ గైవానీలోనే అన్ని రాజకీయ పక్షాలతో క్రొత్త మంత్రిమండలి నిర్మాణాన్ని గూర్చి సంప్రదించారు.

కె. ఎం. టి. విమానం కూల్చివేత

హాంకాంగ్, జూన్ 21

చైనా భూభాగంపైకి వచ్చిన కె. ఎమ్. టి. డి-2 విమానాన్ని చైనా విమాన దళం మొన్న రాత్రి కూలగొట్టిందని పెకింగ్ రేడియో ప్రకటించింది. మొత్తం ఎన్ని విమానాలు చైనా నడిగడ్డపైకి వచ్చినవి పెకింగ్ రేడియో వెల్లడించలేదు.

ప్రచారమౌతున్నంత కాఠిన్యం ఏమీలేదని శ్రీమతి తారకేశ్వరి

ఒకపరిమితిని మించిఋణాలు, పన్నులమీద ప్రభుత్వం ఆధారపడజాలదని కేంద్ర ఉపమంత్రిణి వివరణ

హైదరాబాదు, జూన్ 21

జులై 1నుండి అమల్లోకి వస్తున్న నిర్బంధ పొదుపు పథకం వల్ల స్వచ్ఛంద పొదుపు ఉద్యమం ఇక పట్టిపోతుందనడం సరికాదనీ మనదేశంలో పొదుపుఉద్యమం వెనుకబడిన దేశాలైన ఈ జిప్సు, ఘానాలకన్న తగ్గు స్థాయిలో ఉందనీ అధిక జనాభా నివసిస్తున్న గ్రామప్రాంతాలందు పొదుపు శక్తి వినియోగం కాకుండా వృథా అవుతున్నదనీ కాబట్టి నిర్బంధ పొదుపు పథకం చాలా కఠినమైనదని జరుగుతున్న ప్రచారం సరికాదనీ కేంద్రార్థికశాఖ ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా నేడిక్కడ స్పష్టపరిచారు.

ఇది కేవలంనాంది మాత్రమే కనుక దేశంలో చిన్న మొత్తాల పొదుపుశక్తి ఎంతఉన్నదీ అంచనా వేయడం సాధ్యపడడంలేనని శ్రీమతి సిన్హా అన్నారు- ఇండియా వంటి అభివృద్ధి సాధక దేశములో సాధారణ సమయాల్లోకూడా చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి గణనీయమైన స్థానం ఉన్నదనీ ఒక పరిమితి దాటితే పన్నుల విధింపు, ఋణ సేకరణ ప్రమాదకరంగా పరిణమించగలవు కాబట్టి ఏ ప్రభుత్వమూ వాటిమీదనే పూర్తిగా ఆధారపడడం అసంభవమనీ శ్రీమతి తారకేశ్వరీ సిన్హా విపుల పరిచారు,

రెండో ప్రణాళికలోకన్న మూడో ప్రణాళికలో లోటుదారి బడ్జెట్ పద్ధతి తగ్గించబడిందనీ ఈ దృష్ట్యా చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం పాత్ర గురుతరమైనదనీ ఆమె అన్నారు. ఈనాడు భారతదేశపు ప్రణాళికా రచనమంతా రక్షణ సామర్థ్యం పెంపుదలతోపాటు చేయికలిపి సాగాల్సి ఉందని ఆమె ప్రస్తావించారు.

ఇప్పుడు ప్రభుత్వ రక్షణ వ్యయం ఏడాదికి 400 కోట్లు పెచ్చింది. ఈ పెచ్చింపు వెయ్యి కోట్లవరకూ పెరగవచ్చు. మరి ఈవ్యయాన్నంతా మనకృషివల్ల మన సాధన సంపత్తులనుండి భరించకపోతే మరో మార్గమేముంది? ఈ పథకాన్ని విమర్శించే పక్షాలుగానివ్యక్తులు గాని ప్రత్యామ్నాయమార్గాలు చూపడం లేదు అని శ్రీమతి తారకేశ్వరీ సిన్హా తెలియబరిచారు.

శ్రీ డాంగే సూచనలు కుదరవు

బ్యాంకుల్ని జాతీయం చేయాలనీ, కూలివర్గశ్రమ మున్నగువాటినికూడా ప్రభుత్వమే నిర్వహించాలనీ శ్రీ డాంగే సూచిస్తున్నారు కదా అని ప్రతికలవారు శ్రీమతి తారకేశ్వరిసిన్హాను ప్రశ్నించగా మనదేశంలో అనుసరించబడుతున్న మిశ్రమార్థికవిధానం ప్రకారం ఆర్థికాభ్యున్నతికి ప్రయివేటు రంగంకూడా దాని పాత్ర అది నిర్వహించవలసి ఉన్నదనీ ఉదాహరణకు బ్యాంకుల్లోని డిపాజిట్లను అభివృద్ధిపథకాలకు వినియోగిస్తే ఆ నిధుల్ని సమాజానికే వినియోగించినట్లు అవుతున్నప్పుడు జాతీయీకరించే పరిస్థితుల్లో బ్యాంకులకు నష్టపరిహారాలివ్వవలసిన అవసరమేమిటి అని ఆమె అన్నారు.

వ్యతిరేకోద్యమం చట్టవిరుద్ధం

నిర్బంధపొదుపుపథకంక్రింద జీతాలనుండిపొదుపు మొత్తాల్ని యజమానులు కోసి మిగిలిన మొత్తాలే తమకు ఇవ్వడానికి అధికారమిచ్చే కాగితాలపై కార్మికులు అంగీకార సంతకాలు పెట్టరాదని కమ్యూనిస్టుపార్టీ కావిస్తున్న ప్రచారాన్ని గురించి విలేఖరులా మెను ప్రశ్నించగా అలా సంతకాలు పెట్టని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతాయనీ ఒకసారి చట్టమైన తర్వాత దాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమం తెబూనడం చట్టవిరుద్ధ చర్య కాగలదనీ చెప్పారు. నిర్బంధ పొదుపు పథకాన్ని గురించిన అజ్ఞానాన్ని తొలగించడములోను సందేహాల్ని పోగొట్టడంలోను వ్యతిరేకతను నిర్మూలించడంలోను పత్రికలు ఎంతగానో కృషిచేసి పథకవిజయానికి తోడ్పడాలని శ్రీమతి తారకేశ్వరీ సిన్హా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో పొదుపు ఉద్యమం

శ్రీమతి తారకేశ్వరీ సిన్హా ఈ సాయంత్రం సచివాలయంలో జాతీయ పొదుపు ఉద్యమ రాష్ట్ర సలహా సంఘ సమావేశములో ప్రసంగించారు. రాష్ట్ర సలహా సంఘాధ్యక్షులు లండోమెట్లశాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మి స్వాగతం చెప్పారు. నిర్బంధ పొదుపుపథకం స్వచ్ఛంద పొదుపు ఉద్యమానికి ప్రత్యామ్నాయ చర్యకాదనీ యీ విషయం ప్రజలకు స్పష్టపరుపబడాలనీ ఆమె అన్నారు.

1962- 63లో రాష్ట్రమందు చిన్న మొత్తాల పొదుపు ద్వారా 9 కోట్లు సేకరించాల్సిన లక్ష్యం నిర్ణయం కాగా 12 కోట్లు చేకూరినట్లు శ్రీమతి సదాలక్ష్మి ప్రకటించారు. వేతనాలనుండే పొదుపు మొత్తాలను కోతచేసే పద్ధతిని అనుసరించిన రాష్ట్రాల్లో రెండవస్థానం బహుమతి బాండ్ల పథకంలో ఆరవస్థానం రాష్ట్రానికి లభించినట్లు ఆమె తెలిపారు.

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా ప్రసంగిస్తూ గ్రామప్రాంతాలందు పొదుపుశక్తిని వినియోగంలోకి తేవాలని ఆశించారు.

సలహాసంఘ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎ. శ్యామలాదేవి ధన్యవాదాలర్పించారు.

నిర్బంధ డిపాజిట్ల పథకం విశేషాలు

జాతీయ పొదుపు ఉద్యమం క్రింద ఇంతవరకూ 90 శాతం పెట్టుబడులు ఎగువ మధ్యతరగతి వారినుండే లభించగా ఇక పేదతరగతి వారుఈపొదుపు ధనానికి సరిపడునంత ధనాన్ని తమ నిల్వలనుండువాడుకుంటూ వచ్చారు. కాగా పేదవారినుండి ఎక్కువ పొదుపు శక్తిని వినియోగంలోకి తేవడానికి నిర్బంధ డిపాజిట్ల పథకం ఉద్దేశించబడింది.

జులై 1 నుండి అమల్లోకి వస్తున్న ఈ పథకం ద్వారా 60 నుండి 65 కోట్ల దాకా రాబడి ఉంటుందని అంచనా.

ఐదేళ్ళ తర్వాతనే ఈ పొదుపు ధనం చెల్లించబడే నిబంధన ఉన్నప్పటికీ నిజమైన అత్యవసర స్థితిలో వ్యక్తి ఉంటే పొదుపు ధనం ముందుగానే చెల్లించబడుతుంది.

ఈ పొదుపు మొత్తం మీద కోట్లు డిక్రీలు చెల్లనేరవు.

[1] ఆదాయంపన్ను వర్తించకుండా వేతనాలద్వారా ఏటారు1500 అంతకుపైన వచ్చేవారు [2] ఆదాయంపన్ను కట్టేవారు [3] ఆదాయంపన్ను వర్తించకుండా ఏటా 15 వేలులోపుపైబడి రాబడి ఉండేవారు [4] పట్టణాల్లో స్థిరాస్తులుండి ఆదాయంపన్ను వర్తించని వారు-ఈ నాల్గు వర్గాల వారు ఈ నిర్బంధ డిపాజిట్లు కట్టాలి. ఈ డిపాజిట్లను స్వీకరించి ప్యాసుపుస్తకాలివ్వడానికి దేశంలో 12 వేల పోస్టాఫీసుల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి; మొత్తం 50 లక్షలమంది ఉంటారని అంచనా.

సచివాలయంలో 21వ తేదీ సాయంత్రం జరిగిన జాతీయ పొదుపు ఉద్యమ రాష్ట్ర సలహాసంఘ సమావేశములో కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా ప్రసంగిస్తున్నదృశ్యం.

ఢిల్లీలో 3సార్లు భూకంపం

న్యూఢిల్లీ, జూన్ 21

గతరాత్రి ఒంటిగంటన్నర ప్రాంతంనుండి పదిగంటల వ్యవధిలో ఢిల్లీనగరమందు మూడు సార్లు భూమికంపించింది.

మొదటిసారి భూప్రకంపనం గత రాత్రి 1.44 నిమిషాలకు సంభవించింది. తర్వాత ఈ ఉదయం 9.57లకు మరోసారి భూమికంపించింది. చాలా మంది భయపడి ఇళ్ళనుండి బైటికి పరిగెత్తివచ్చి వీధుల్లో నిలిచారు. మూడోసారి భూకంపం మధ్యాహ్నం 12.03 లకు సంభవించింది.

ఈ భూకంపాలకు మూలకేంద్రం పాలం-రోహటక్ రేఖపై ఢిల్లీకి నైరృతిగా 15 మైళ్ల దూరంలోనే ఉన్నట్లు వాతావరణశాఖ వారుతెలియజేశారు.

ఈ భూకంపాలవల్ల నష్టమేమీసంభవించలేదు.

జూన్ 19 న కూడా ఢిల్లీకి నైరృతిగా 35 మైళ్ళదూరాన కేంద్రంఉన్న భూకంపం సంభవించి ఉంది.

ఇండియా-పాకిస్తాన్‌కు చేస్తున్న నిర్యుద్ధ ప్రతిపాదన

మోసంతోకూడుకొని ఉన్నదని పాక్ విదేశాంగమంత్రి ఆరోపణ

కరాచి, జూన్ 21

భారతదేశం పాకిస్తాన్‌కు చేస్తున్న నిర్యుద్ధ సంధి ప్రతిపాదన మోసంతో కూడుకున్నదనిపాకిస్తాన్ విదేశవ్యవహారాల మంత్రి జుల్‌ఫికార్ అలీభుట్టో గతరాత్రి విమర్శించారు.

భారతదేశం దురాక్రమణ తత్వంగల రాజ్యమని అందువల్ల అదిచేసే నిర్యుద్ధ ప్రతిపాదనను పాకిస్తాన్ ఎన్నటికి ఆమోదించబోదన్నారు. పాకిస్తాన్ ఇట్టి ఒప్పందానికి దిగినప్పుడు ఇండియా- పాకిస్తాన్ సరిహద్దునుండి పాక్ సైన్యాల ఉపసంహరణతోపాటు 1948 యుద్ధవిరమణ రేఖ పాకిస్తాన్ శాశ్వత ముగా ఆమోదించడమన్న మాట అని భుట్టో వ్యాఖ్యానించారు. భారతదేశానికి పాశ్చాత్య రాజ్యాలు ఆయుధ సహాయాన్ని ఇస్తుండటాన్ని విమర్శించారు. పాకిస్తాన్ తో సోవియట్ యూనియన్ సుహృద్భావ సంబంధాల కొనసాగించుకోదలచినో కాశ్మీర్‌పట్ల తనదృక్పథాన్ని మారుచోవాలని గూడా ఈతనన్నాడు.

పాక్ విదేశాంగమంత్రి కాశ్మీర్ సమస్య పరిష్కారంతర్వాత ఎన్నైనా నిర్యుద్ధ ఒప్పందాలకు పాకిస్తాన్ సిద్ధమేనని ఎట్టి పరిస్థితులలోను కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి యుద్ధవిరమణ రేఖను ప్రాతిపదికగా పాకిస్తాన్ అంగీకరించబోదని తెలిపారు. పాకిస్తాన్ ఈ వివాద పరిష్కారానికై యుద్ధానికి దిగబోదని శాంతియుతముగానే పరిష్కరించుకోదలుస్తున్నది. చైనా చేతుల్లో భారత సైన్యాలు ఓటమిని పొందినప్పుడు ఆ అదను చూచుకొని పాకిస్తాన్ భారతదేశంపై దాడిచేయదు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ నిర్యుద్ధ ఒప్పందాన్ని సమితిలో రిజిస్టరు చేయించవచ్చన్నారు. ఐతేకాశ్మీర్‌పై సమితిచేసిన తీర్మానాల భారతదేశం ఎంతవరకు అమలుపరచినది, ఈ ఒప్పందస్థితికూడ అదేవిధముగా మారవచ్చునేమో? అని భుట్టో అన్నాడు.

"ఆందోళన సృష్టించే వర్గాల ఛాలెంజిని ఎదుర్కోవాలి"

కాంగ్రెసు ఎం.పి.లకు సర్క్యులర్

న్యూఢిల్లీ, జూన్ 21

పార్లమెంటు ఆమోదించి ఉన్న పన్నుల ప్రతిపాదనలపై ప్రజా బాహుళ్యం నుండి ఆందోళన లేవదీయడానికి ప్రయత్నిస్తున్న కొన్ని వర్గాలవారి ఛాలెంజిని ఎదుర్కోవలసిందిగా పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ తన సభ్యులను కోరింది.

ఈ అభ్యర్థనగల ఒక సర్క్యులర్‌ను కార్యదర్శి శ్రీ రఘునాథ సింగ్ అందరికీ పంపిస్తూ ఆ ఆందోళనద్వారా జాతీయ సమైక్యతకు భంగం వాటిల్లగలదని హెచ్చరించారు.

నిర్బంధ పొదుపుపథకం పన్నువంటిది కానేకాదనీ అది పొదుపుపరితనాన్ని అధికం చేసే చర్యఅనీ అలాగే బంగారం కంట్రోల్ ఉత్పర్వు దొంగ బంగారం వ్యాపారాన్ని నిరోధించేదే గాని ప్రజలవద్దగల బంగారాన్ని ఊడలాగుకొనేదికాదనీ సర్క్యులర్‌లో వివరించబడింది.

ఇక ధరల పెరుగుదలను నిరోధించడానికి అన్నివిధాలా శ్రద్ధగయికొనబడుతున్నట్లు తెలుపబడింది.

పంచదార సరఫరా సౌకర్యాల వివరాలు మరో సర్క్యులర్ ద్వారా తెలుపబడి సభ్యులు తమతమ నియోజకవర్గాలలో వర్కర్ విషయమైనప్పుడు ఇబ్బందులుంటే ప్రభుత్వానికి వ్రాసి పరిష్కారానికి తోడ్పడాలని అభ్యర్థించబడింది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి

మేనేజింగ్ డైరెక్టర్‌గా స్విట్జర్ ఎన్నిక తథ్యం

వాషింగ్టన్, జూన్ 21

బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు డిప్యూటీ గవర్నర్ ఎం.పి.యశపాల్ స్విట్జర్ అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమింపబడుతారని అధికారికముగా తెలియవచ్చింది.

స్విట్జర్‌ను ఎన్నుకోవడానికి ఈనిధి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు నేడు సమావేశమవుతారు.

డబ్బు మంజూరిలో పరిపాలనా సంబంధంగా కల అవరోధాలు

రాజస్థాన్ మంత్రిమండలి పరిశీలన

జైపూర్, జూన్ 21

వివిధ స్కీములకు మరియు మంత్రివర్గాల కార్యకలాపాలకై డబ్బును మంజూరు చేయడములో పరిపాలనా సంబంధమైన అవరోధాల నిర్మూలనకు తీసుకొనవలసిన చర్యల రాజస్థాన్ ప్రభుత్వం చర్చిస్తున్నది.

గత ఐదు రోజుల నుండి మంత్రిమండలి ఈ అంశాన్ని పరిశీలించి ఎట్టి చర్యల తీసుకొనవలెనో కొన్నిపథకాల రూపొందించింది.

అమ్మ!

"అమ్మ, అమ్మ" అనే మాటలోనే ఎంతో మమ్మదనం వుంది. దాని అంతకంటె ఎక్కువగా ప్రేమించగల వాడుంటారని గ్రహించక - ద్వేషం పెంచుకునే బిడ్డల సంగతేమిటి? తండ్రి కూడా పరాయివాడైనట్లు- "నాన్న" అని పిలవడానికే సంకోచించే వాణ్ణి ఏమనాలి?

"అనురాగం" లో —రఘు

(గుమ్మడి)

(ఇంకా నివేదికలు కూడా చూడండి)

జపాన్-ఇండియాల మధ్య సన్నిహిత సాంకేతిక సహకారం

ఒప్పందం అనంతరం శ్రీ పాటిల్ ఢిల్లీ ప్రయాణం

టోకియో, జూన్ 21

వ్యవసాయ, మత్స్యపరిశ్రమలరంగములో భారతదేశం, జపాన్ దేశాల మధ్య సన్నిహిత సాంకేతిక సహకారం ఏర్పడగలదని ఇక్కడ ప్రకటించబడింది.

ఈ సన్నిహిత సాంకేతిక సహకారానికై భారతాహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ జపాన్ విదేశాంగమంత్రి మసాయోషి ఓహిరా, జపాన్ వ్యవసాయమంత్రి షిషిగెమాసాను అంగీకారానికి వచ్చినట్లు భారతరాయబార కార్యాలయం నుండి జపాన్ విదేశాంగ శాఖనుండి ప్రకటనలు వెల్వడ్డాయి.

భారతదేశంలో దిగుబడి అధికోత్పత్తికి మత్స్య పరిశ్రమ అభివృద్ధికి సహాయపడాలని జపాన్ అంగీకరించినదట. జపాన్ రసాయనిక ఎరువులను భారీ యెత్తున కొనడానికి భారతదేశము భారతదేశపు ముడిచక్కెరను శాశ్వత ప్రాతిపదికపై కొనడానికి జపాన్ దేశం ఆసక్తి చూపించాయి.

అమెరికానుండి జూన్ 16న టోకియో చేరిన శ్రీ పాటిల్ నిన్న ఢిల్లీకి తైలు దేరారు.

ఫిజికల్ ఎజుకేషన్ డిప్లొమా ఫలితాలు

హైద్రాబాదు, జూన్ 21

1963 మేలో జరిగిన ఫిజికల్ ఎజుకేషన్ డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల వివరాలు ఇవి.

డిస్టింక్షన్‌తో ప్యాసయినవారు: 12 మరియు 13.

ప్యాసయినవారు:- 1 2 3 5 6 7 8 9 10 14 15 16 17 18 19 20 22 23 24 25 26 27 28 29 30 31 32 మరియు 34.

ఎం.ఏ. (ఫైనల్) మాథమెటిక్స్ ఫలితాలు

అభ్యర్థులు మూడవశ్రేణిలో ప్యాసయినవారు: నెం. 696 మరియు 697.

భారత కమ్యూనిస్టులు జాతి వ్యతిరేకులు కారు

వినోబా ఉద్ఘాటన

కలకత్తా, జూన్ 21

భారత కమ్యూనిస్టులను జాతియ వ్యతిరేకులుగా తాను పరిగణించనని ఆచార్య వినోబాభావే నిన్న ఇక్కడొక విద్యార్థుల బృందానికి చెప్పారు.

కమ్యూనిస్టులు భారత దేశపు బాలలని, ఎగుమతి చేయబడిన అభిప్రాయాలకు "ఇజాలను" తన సంస్కృతి పానుకూలముగా మార్చుకోగల శక్తి ఇండియాకుతగినంతగా ఉందని ఆయన అన్నారు.

అంతేకాకుండా, కమ్యూనిస్టులు పొరపాట్లన్నింటినీ అనుభవిస్తున్నారు.

పార్లమెంటుకు ఎన్నిక అవుతున్నారు.

కమ్యూనిస్టు ఎమ్. పి. ఎ వోటింగ్ చేత వారికి అనుకూలముగా ఆమోదముపొందిన బిల్లులుకూడాఉన్నాయి.

"అలాంటప్పుడు వారి జాతీయ వ్యతిరేకులని ఎలా పిలువ గలము?" అని ఆయన ప్రశ్నించారు.

ఇండియాఎదుర్కోవలసిన అత్యంత బ్రహ్మాండమైన సవాలు దారిద్ర్యమనీ, ఈ విషయమై ఇండియా దారిద్ర్యానికి వ్యతిరేకంగాఒక భారీ యుద్ధాన్ని ప్రారంభించాలనీ భూదాన్ నాయకుడు అన్నారు.

నాటోకు ఫ్రాన్సు అభ్యర్థన

ప్యారిస్, జూన్ 21

నాటో కూటమి నుండి తన అట్లాంటిక్ దళాన్ని ఉపసంహరించడానికి గాను త్వరలో ఫ్రాన్స్ అభ్యర్థించనున్నట్టు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

మే నెలలో అత్యధికంగా ఎగుమతులు

న్యూఢిల్లీ, జూన్ 21

ఈయేడాది మే నెలలో భారతదేశం నుంచి ఎగుమతయిన సరుకుల విలువ రూ. 66.5 కోట్లు. ఇంతకు ముందే నెలలోనూ యింత విలువైన సరుకులు ఎగుమతి కాలేదు. 1962 మే నెలలో ఎగుమతుల విలువ (రు. 52.8 కోట్లు) కన్న యిది రూ. 13.7 కోట్లు ఎక్కువ.

జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో మొదటి రెండు నెలలలోనూ అంటే ఏప్రిల్, మే నెలలలో మొత్తము రూ. 125.4 కోట్ల విలువైన సరుకులు ఎగుమతయ్యాయి.

ఆదే కాలంలో భారత దేశంలోకి దిగుమతయిన సరుకుల విలువ రూ. 181.6 కోట్లు.

శోభకృత్ సం॥ ఆషాఢ శు॥ పాడ్యమి
ప 2-45 ఆర్ద్రి సా 4-26
తె వ 4-2 మొ: 5-33 వరకు
(శాలివాహన శకము: 1-4-1885)
22-6-1963 శని వారము

"దీపమున ననేకములగు దీపములు పరంపరానుదీప్తాకృతులై వ్యాపించు చందమున గుణరూపంబులఁ బరవు: బకృతి రోపవిమూఢా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

22 జూన్ 1963

శని వారము

అనుబంధ ఆకాశవాణి కేంద్రము

—(o)—

కడపలో అనుబంధ ఆకాశవాణి రిలే కేంద్రము ప్రసారాలను ప్రారంభించి యిప్పటికి నాలుగయిదు రోజులు గడచిపోయినవి. ఈ నెల పదిహేడవ తేదీన కడపలో స్థాపించబడిన రేడియో రిలే కేంద్రానికి కేంద్ర సమాచార, ప్రసారశాఖామాత్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన ప్రారంభోత్సవము జరిగినది. కడపలో స్థాపించబడినది అనుబంధ రేడియో కేంద్రము; ప్రస్తుతానికి కడప ఆకాశవాణి కేంద్రమునుండి స్వతంత్రి కార్యక్రమాలు ప్రసారముచేయబడవు. హైద్రాబాదు, విజయవాడ ఆకాశవాణి కేంద్రముల కార్యక్రమాలను మాత్రము కడప కేంద్రము ప్రసారముచేయగలదు. ఇప్పుడు హైద్రాబాదు, విజయవాడ కేంద్రాల కార్యక్రమాలన్నిటిని కడప కేంద్రము రిలే చేయజాలదు; కొద్ది రోజుల వరకు సాయంత్రము ఆరుగంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు అనగా ప్రతిరోజు మూడు గంటల పాటు కడప అనుబంధ కేంద్రము హైద్రాబాదు, విజయవాడ కేంద్రాల కార్యక్రమాలను ప్రసారము చేయగలదు క్రమ క్రమముగా హైద్రాబాదు, విజయవాడ ఆకాశవాణి కేంద్రాల అన్ని కార్యక్రమాలను ప్రసారము చేయగల విధముగా కడపకేంద్రము రూపొందగలదు. అంతేగాక స్వంత కార్యక్రమాలను ప్రసారము చేసే సంపూర్ణమైన రేడియో కేంద్రముగా కడప అనుబంధ కేంద్రము అభివృద్ధికాగలదని శ్రీ గోపాల రెడ్డిగారు వ్యక్తముచేసిన ఆశాభావము నిశ్చయముగా కార్యరూపము దాల్చగలదని మాదృఢ విశ్వాసము.

అన్నిప్రాంతాలకు విశేషించి వెనుకబడిన ప్రాంతాలకు ఆకాశవాణి కార్యక్రమాల సౌకర్యాన్ని కలిగించ వలెనన్న దృక్పథముతో ఆకాశవాణి కేంద్రాల అభివృద్ధికి, కొత్త కేంద్రాల స్థాపనకు తృతీయ పంచవర్షాళికలో ఒక ప్రత్యేకమైన పథకము చేపట్టబడినది. ఈ పథకము ప్రకారము యిప్పటికున్న కేంద్రాలను కొత్తయంత్రాలతో శక్తివంతము చేయడము, ఆకాశవాణి కార్యక్రమాలను అందరును వినుటకు అనువుగా అనుబంధ ప్రసారక కేంద్రాలను స్థాపించడము జరుగుచున్నది. హైద్రాబాదు, విజయవాడ కేంద్రాలు అంతశక్తివంతమైనవి కాకపోవడము వలన రాయలసీమ ప్రాంతము వారికి యీ రెండు కేంద్రాల కార్యక్రమాలు స్పష్టముగా వినిపించవు; యిటు నెల్లూరు అటు విశాఖపట్టణము ప్రాంతాలవారికి గూడ హైద్రాబాదు, విజయవాడ "బలహీన" కేంద్రాల ప్రసారాలు సరిగా వినబడవు. ఈ అసౌకర్యాన్ని లోపాన్ని తొలగించుటలో అనుబంధ కేంద్రాలు యెంతో ఉపకరించ గలవు. కొద్ది దినాలలోనే విశాఖపట్టణములో నిర్మితమగుచున్న అనుబంధ కేంద్రము సైతము పనిని ప్రారంభించగలదు. శ్రీ గోపాలరెడ్డి గారి కార్యదక్షతకు నిదర్శనముగా కడప. విశాఖపట్టణము రేడియో కేంద్రాలు శాశ్వతముగా నిలచిపోగలవు. గోపాలరెడ్డిగారి ఆధ్వర్యములోనే 50 కిలోవాట్ల హైపవర్ మీడియం ట్రాన్స్ మీటర్ కేంద్రముగా హైద్రాబాదు రేడియో స్టేషన్ అభివృద్ధి నొందగలదని మేము గట్టిగా నమ్ముకున్నాము.

కడప అనుబంధ కేంద్రము నిర్మాణములోని మరొక ముఖ్యమైన విషయాన్ని మనము గమనించ వలసి యున్నది. ఈ కేంద్రానికి అవసరమైన యంత్రాలలో చాలభాగము మనదేశములోనే ఉత్పత్తిచేయబడినవి; ఇది నిజముగా చాల సంతృప్తికరమైన పరిణామము. అనుబంధ కేంద్రాల అవసరాన్ని సందేహించేవారు గూడ కొందరున్నారు; హైద్రాబాదు, విజయవాడల యందు ప్రస్తుతము ఉన్న ఆకాశవాణి కేంద్రాలలో శక్తివంతమైన యంత్రాలను అమర్చినట్లో పరిపోగలదని కొందరి అభిప్రాయము. శక్తివంతమైన యంత్రాలతో యిపుడున్న కేంద్రాలను అభివృద్ధిపరచ వలసినదే; కాని మన దేశానికి యే రంగములోనైనా అధిక కేంద్రీకరణము లాభప్రదము కాదు. వివిధ ప్రాంతాలలో, వెనుకబడిన ప్రాంతాలలోనిపట్టణాలయందు, ఆకాశవాణి అనుబంధ కేంద్రాల స్థాపన అంటే ప్రజలమీద మానసికమైన ప్రభావాన్నిగూడ కలిగించ గలవు. ఆకాశవాణి అనుబంధ కేంద్రాల స్థాపన వలన కడపవంటి పట్టణాలు యితర మార్గాల యందును అభివృద్ధి పొందగల అవకాశము లున్నవి. కడప ఆకాశవాణి అనుబంధ కేంద్రము పారంభమైన సందర్భమున మాఅభినందనలను తెలుపుచున్నాము.

ఇంగ్లీషు మీడియంలో 6వ తరగతి

ఛాదర్ ఘాట్ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో

హైద్రాబాదు, జూన్ 21

విద్యా సంవత్సరం 1963-64లో ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల ఛాదర్ ఘాటులోఇంగ్లీషుమీడియంలో ఆరవ తరగతి తెరువబడినది. 5వతరగతి ఇంగ్లీషు ద్వారా చదివి ఉత్తీర్ణులయిన విద్యార్థులు పైతరగతిలోచేరుటకు అర్హులు.

శ్రీశైల జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు

ఈనెల 24న రాష్ట్రగవర్నర్ చే స్థల సందర్శన

కర్నూలు, జూన్ 21

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ నగేష్ ఈనెల 24న హైద్రాబాదు నుండి కర్నూలుపట్టణంద్వారా శ్రీశైల జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు స్థలమునుప్రత్యేకంగా పరిశీలించుటకు వస్తున్నారు.

వచ్చేజులై మాసములో ప్రధాని శ్రీ నెహ్రూశ్రీశైలజలవిద్యుచ్ఛక్తిప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్న సంగతిపాఠకులకు విదితమే. కాని తేదీ నిర్ణయము జరుగలేదు. (స్వ.వి.)

సర్దార్ హుకుంసింగ్ ప్యారిస్ పయనం

ప్రాగ్, జూన్ 21

రెండు రోజులపాటు చెకోస్లోవాకియాను సందర్శించిన అనంతరము, లోకసభ స్పీకరు సర్దారు హుకుంసింగ్ నిన్న ఇక్కడినుండి ప్యారిస్‌కు బయలుదేరి వెళ్ళారు.

ఇండియాతో చెలిమి చేసుకోవాలన్న కాంక్ష చెకోస్లోవాకియా ప్రజలకు విపరీతముగా ఉందన్న అభిప్రాయం తనకు ఇక్కడ కలిగిందని ఆయన అన్నారు.

రైళ్ళలో ఒకటోతరగతి పెట్టెలో మార్పులు

ప్రజాభిప్రాయ సేకరణ

న్యూఢిల్లీ, జూన్ 21

ప్రయాణీకులకు అధికముగా సౌకర్యాలు కలుగ చేయటానికిగాను రైలులో 1వ తరగతి పెట్టెడిబ్బలలో తీసుకురాబడిన మార్పులను గురించి ప్రయాణీకుల అభిప్రాయాలను తెలుసుకోటానికి రైల్వేవారు ఒకఉద్యమాన్ని ఆరంభించారు.

ఆ పెట్టెలో ప్రయాణంచేసేప్రయాణీకులు ప్రతివారికీ ఆ మార్పులు సూచించబడిన రిప్లయ్ పెయిడ్ పోస్టు కార్డు ఒకదాన్ని సప్లయ్ చేస్తారు. ఆ మార్పులకు ఎదురుగా టిక్కు మార్పు ఉంచటముద్వారా ఆ ప్రయాణీకుడు ఆ మార్పులు తనకు సమ్మతమోకాదో తెలుపాలి.

చేతులు కడిగే పళ్ళెం, స్నానాల గదిలో అటునిటు త్రిప్పు వీలైనషవర్ బాత్, పంఖాల స్థానము, పైకి పడకల స్థానం మొదలైన వాటిలో మార్పులు చేయబడినాయి.

పెరంబూర్‌లోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ ఈ పెట్టెను [నం 2971] తయారు చేసింది. ఢిల్లీ - మద్రాసు మార్గముపై ఈ పెట్టెను అప్పుడే ఉపయోగించారు. బొంబాయి ఢిల్లీ, బొంబాయి-కలకత్తాపంటి ప్రధాన మార్గాలపైగూడా ప్రయాణీకుల భావాన్ని గలుసుకోటానికి దీన్ని ఉపయోగించ తెలరు.

కర్నూలు పట్టణంలో మంచినీటి సరఫరా

అభివృద్ధి పరచుటకు రూ. 23.58 లక్షల ఋణం అపసరమని అభ్యర్థన

కర్నూలు, జూన్ 21

"కర్నూలు పట్టణములో మంచినీటి సరఫరా అభివృద్ధికి రూ. 23.58 లక్షల ఋణము తీసుకొనవలని అప్పుడే మంచినీటి ఎద్దడి తగ్గగలదని ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల కర్నూలు పురపాలక సంఘసభ్యులు శ్రీపాలాది రామయ్య అధ్యక్షతన సర్వసభ్యసమావేశమై తీర్మానించారు.

1976 సంవత్సరానికి కర్నూలు పట్టణ జనాభా (1,20,000) ఒక లక్ష 20వేలు పెరగవచ్చునని ప్రతిరోజు 20 గ్యాలనుల నీరు కావాలని అందువల్ల మొదటి శ్రేణిలోనే మంచినీటి వసతులకుగాను జీవితభీమానుండి రూ. 16 లక్షలు ప్రభుత్వమునుండి రూ. 7.58 లక్షలు అప్పుగా తీసుకొని వెంటనే ఇంకా అదనముగా మెకానికల్ ఫిల్టరుబెడ్సును త్వరగా నిర్మించిమంచినీటి ఎద్దడి తొలగించాలని ప్రభుత్వానికి తెలిపినారు. మరియు కుళాయి రేటును 2 రూపాయలనుండి నాలుగు రూపాయల వరకు పెంచే విషయాన్ని కూడా చర్చించినారు.

పురపాలక సంఘసభ్యులకు ప్రత్యేక మీటింగుహాలు కార్యాలయ నూతన భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని శంకుస్థాపన చేయుటకు మునిసిపల్ శాఖామంత్రి శ్రీఆలపాటి వెంకట్రామయ్యకు పారసన్మానము చేయుటకు తీర్మానించారు.

తర్వాత పట్టణములోని 8,36,27 వీధులలో ఉండే ప్రాథమిక పాఠశాల గృహాలు బాగుగా లేవని వర్షాకాలములో పడిపోయే పరిస్థితులు గలవని కాబట్టి వెంటనే పాఠశాలలను మరొక ఇండ్లకైనా మార్చాలనిలేదా బాడుగ గృహాలైతే వెంటనే రిపేరు చేయించమని కోరాలని శ్రీటి. మహాదేవరావు అధ్యక్షులను కోరారు.

అటు పిమ్మట ఎస్. సి. క్యాంపులలో ప్రాథమిక పాఠశాల గుడిసెలు పడిపోయినందులకు రూ. 1150/- రూ. 1000/-ప్రకారం డబ్బును కేటాయించినందులకు శ్రీ కె.విఠల్ రావు ధన్యవాదాలు తెలుపుతూ పైపనులు కంట్రాక్టు కమిటీద్వారాచేస్తే బాగుంటుందని అన్నారు. కాని అధ్యక్షుడు శ్రీపాలాది రామయ్య మధ్యలో కలుగజేసుకొని పాఠశాలలు ప్రారంభమైనాయి. కాబట్టి పని త్వరగా జరుగాలనే ఉద్దేశముతో మన కార్యాలయ ఇంజనీరుద్వారానే పనులుజరుగుతున్నవని ఇకమీదట కంట్రాక్టు కమిటీ ద్వారానే పనులు జరుగునట్లు ప్రయత్నిస్తానన్నారు. (స్వ.వి.)

మాండలిక ప్రాతిపదికపై పనస్పతి ధరలు

న్యూఢిల్లీ, జూన్ 21

ముడి నూనె ధరలు క్రమేణా పెరుగుతూవుండడం దృష్ట్యా, 1963 మే 21వ తేదీన ప్రకటించిన వనస్పతి గరిష్ఠ ధరలను ప్రభుత్వం సవరించిందనీ, ధరల పెరుగుదల నిమిత్తం తక్కువఉండేట్లు శ్రద్ధ వహించ బడిందనీ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ [ఆహార శాఖ] నిన్నటికి పత్రికా ప్రకటనలో తెలియ జేసింది.

ఇదివరకటి పథకానే యిప్పుడుకూడా యీ ధరలను మాండలిక ప్రాతిపదికపై నిర్ణయించారు. ఇప్పుడు దేశాన్ని నాల్గు మండలాలుగా విభజించారు. ఆ వివరాలివి:

"ఏ" మండలం (పశ్చిమ) మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా, డయ్యూ, డామన్.

"బి" మండలం [దక్షిణ] ఆంధ్రప్రదేశ్, మద్రాస్, పుదుచ్చేరి, మైసూరు, కేరళ, లక్షదీవులూ, మినికాయ్ దీవులూ, అమిన్ దీవులూ.

"సి" మండలం (ఉత్తర) పంజాబు, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్, హిమాచలప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్.

"డి" మండలం (తూర్పు) పశ్చిమ బెంగాల్, అస్సాం, ఒరిస్సా, బీహార్, మణిపూర్, త్రిపురా, నేఫా, అండమాన్, నికోబార్ దీవులు.

వివిధ మండలాలకు ప్రభుత్వం నిర్ణయించిన వనస్పతి చిల్లర ధర లివి. వనస్పతి ఉత్పత్తి దారులు యీ ధరలను ఆమోదించారు.

16న్నర కిలోగ్రాముల డబ్బా "ఏ" మండలంలో రూ. 47.19, "బి" మండలంలో రూ. 47.02, "సి" మండలంలో రూ. 48.51, "డి" మండలంలో రూ. 48.67. 4 కిలోగ్రాముల డబ్బా ఏ మండలంలో రు. 12.98, బి మండలంలో రు. 12.92, సి మండలంలో రు. 13.28, డి మండలంలో రు 13.32 2 కిలోగ్రాముల డబ్బా ఏ మండలంలో రు. 6.78, బి మండలంలో రు. 6.76, సి మండలంలో రు. 6.94, డి మండలములో రు. 6.98. విడిగా ఒక కిలోగ్రాము ఏ మండలంలో రు. 2.86, బి మండలంలో రు. 2.85, సి మండలములో రు. 2.94, డి మండలములో రు 2.95.

కల్తీలేని నేయి సరఫరా

బందరులో ఏర్పాటు

[మా. వి.]

బందరు, జూన్ 21

ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూపొందించిన అసలు కల్తీ నివారణ శాసనం దృష్ట్యా, బందరులో నేతి వ్యాపారం చేసే వర్తకులు కొంతకాలంగా ఆందోళన చెందుచున్నారు.

ఇతరులవద్ద కొన్న నేయి కల్తీ సరుకైతే దాని నమ్ముటవలన వస్తే కష్టనష్టాలు, తమపై పడటాన్ని వారు సహించలేమంటున్నారు.

అసలు నేయి అమ్మకం మానేయడమంటే స్వచ్ఛమైన నేతినికొని, స్వచ్ఛత చెడకుండా అమ్మాలనే తాపత్రయాన్ని శ్రీ నంబూరి నాగమల్లేశ్వర ప్రభృతులు వెల్లడించారు. అదుకు కావలసిన పరిశోధనాయంత్రాంగాన్ని బృందావనపురమికషన్ అండ్ కోకు వర్తకుల సంఘ యాజమాన్యాన సెలకోల్పాలనే నిర్ణయానికి వచ్చారు. గుంటూరులో జరుగుతున్న పథకం లక్షలతో కూడిన పనికనుక తమకు అందుబాటులో లేదని నిర్ణయించుకొన్నారు.

ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీలో పరిశోధనకు పనికివచ్చే తేలిక పరికరమొకటి తయారుచేయ సంకల్పించి ఆ పథకం అతాస్థానిక మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి శ్రీ బి. విగోపాలరావుకు వివరదర్శగా ఆయన ఈ ఉద్యమానికి తమ సంపూర్ణ సహకారాన్ను భూతులుంటాయని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంలో మున్సిపల్ అధికారుల సలహాలను వినేందుకు వీలుగా సైవర్తక సంఘ సమావేశం జరిపింది. మున్సిపల్ కమిషనర్ శ్రీ అన్వర్ బేగ్, హెల్తు ఆఫీసరు శ్రీ గోపాలరావులకు సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామశాస్త్రి స్వాగతం చెప్పారు. స్వచ్ఛమైన నేతిని సేకరించే విషయంలో శాసన పరిమితులకు లోబడి తమ సిబ్బంది సహాయ సానుభూతులతో మెలగకలదల శ్రీ గోపాలరావు అన్నారు.

ప్రజా క్షేమం దృష్ట్యా, వర్తకులు కల్తీ నివారణ శాసనాన్ని ఆదరిస్తూ వ్యాపారాలు సాగించాలని శ్రీ అన్వర్ బేగ్ కోరారు. సభకు మేనేజరు శ్రీ పి. రామచంద్రరావు వందనాలను అర్పించారు.

జులై 11న యు. ఎన్. థేబర్ రాక

హైద్రాబాదు, జూన్ 21

నాలుగురోజుల పర్యటనకయి జులై 11వ తేదీన భూదిగ్రామ పరిశ్రమల కమిషన్ అధ్యక్షులుశ్రీయు.ఎన్.థేబర్ హైద్రాబాదు వస్తున్నారు.

ప్రస్తుతాంశం:

ఈజిప్టులో అబూ సింబెల్ ఆలయాలు

అబూ సింబెల్ ఆలయాలు, అస్వాన్ హైడామ్ రెండూ కూడా ఈజిప్టు చరిత్రలో అనన్యసామాన్యమయిన ప్రఖ్యాతి చెందేవే. "అబూ సింబెల్" పేరు చెప్పగానే మూడువేల రెండువందల సంవత్సరాల నాటి వైభవోపేతమయిన చరిత్రఘట్టాలు కళ్లకు కట్టినట్టుఅవుతుంది. అస్వాన్ హైడామ్ పేరు తలుచుకోగానే ఈజిప్టుకుగల ఉజ్జ్వల భవిష్యత్తు పొడచూపుతుంది. ఈజిప్టు ప్రజల శ్రేయోభివృద్ధికోసము చేపట్టదలిచింది అస్వాన్ డామ్. మానవునికి గల కళాపిపాసకూ, సౌందర్యోపాసనకూ చిరస్థాయిగా నిలిచిపోయే చిహ్నం అబూసింబెల్.

అస్వాన్ డామ్ పథకాన్ని చేపట్టి తీరవలసిందేనని 1956లో తీర్మానించారు ప్రెసిడెంట్ నాసర్. దానితో పెద్ద గాలిదుమారం రేగింది. ఆ దుమారంలో మిగతా విషయాలన్నీ కురుగున పడిపోయినయ్. తిరిగి ఆ దుమారము సద్దుమణిగినతర్వాతనే అక్కడివారు తెలుసుకోగలిగారు- చరిత్ర ప్రసిద్ధిగాంచిన అతిసుందరమయిన శిల్పఖండాలను ఈఅస్వాన్ డామ్ ప్రాజెక్టు వల్ల పోగొట్టుకుంటామని.

నైల్ నదికి పడమటి దిశన ప్రకృతి సిద్ధంగా ఉన్న లోయకు ఇరువైపులా దాదాపు రెండు వందల అడుగుల ఎత్తునగల చెక్కుడు రాతి కొండలలో మలిచిన సుందర శిల్పాలు ఈ అబూ సింబెల్ ఆలయాలు. రెండవ తామస్సెస్ చక్రవర్తి క్రీస్తుకుపూర్వం పదమూడవ శతాబ్దంలో హిమైడ్‌లపైన సాధించిన విజయానికి జ్ఞాపకార్థము నిర్మించాడు ఈ ఆలయాలను. ప్రవేశద్వారం దగ్గరే ఈ రాజు బొమ్మలు నాలుగు-బ్రహ్మాండమైనవి-అరవైఏడు అడుగుల ఎత్తుగలవి- కన్పిస్తాయి, కూర్చునిఉన్నవద్దతిన చెక్కినవి. ప్రవేశద్వారంలో నించి వెళ్ళగానే పెద్దహాలు ఒకటి వస్తుంది. అక్కడబ్రహ్మాండమైన చెక్కుడు రాతి స్తంభాలు వరుసలు వరుసలుగా కన్పిస్తాయి అనేక ప్రతి స్తంభం మీదా రాజు బొమ్మ చెక్కి ఉంటుంది. ఈ హాలు లోంచి పోతే గర్భగుడి వస్తుంది. ఇందులో ముగ్గురుదేవతలవిగ్రహాలతోపాటు రామసెస్ విగ్రహం ఒకటి కూడా ఉంటుంది- కూర్చున్న భంగిమలో. ఈ ఆలయనిర్మాణంలో కనబరిచిన వాస్తుశాస్త్ర వైపుణ్యము అద్భుతమైనది. ఉదయభానుని కిరణాలు గర్భగుడిలో రెండువందలఅడుగులవరకూ ప్రసరించి తడవకు ఒకటిచొప్పున కూర్చునిఉన్న ఈ విగ్రహాలను వెలుగులో ముంచెత్తి వేసే విధంగా నిర్మించారు ఈ ఆలయాన్ని.

ఈ ఆలయం విషయంలో వచ్చిన చిక్కల్లా ఒక్కటే. అస్వాన్ డామ్ ప్రాజెక్టుక్రింద ఏర్పడే జలాశయం ఈ ఆలయాన్ని పూర్తిగా ముంచివేస్తుంది. ఆలయాన్ని కాపాడేందుకు చాలా సూచనలే వచ్చాయి. వాటిల్లో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ఆమోదించిన ప్రతిపాదన ప్రకారము ఈ ఆలయాన్ని మలిచిన శిలను చుట్టు పక్కల ఉన్న కొండ నుంచి వేరుచేసి యంత్రాల సహాయముతో సమూలముగా పైకి ఎక్కుతారు. ఈ కొత్తగా ఏర్పడే జలాశయము పూర్తి పట్టము కంటె ఇంకా కొంతఎత్తుగాఉండే స్థలములో ఈ ఆలయశిలను ప్రతిష్ఠిస్తారు. ఇప్పుడున్నచోట ఆలయం పరిసరాలు చూడడానికి ఎలా ఉన్నాయో మళ్ళీ అలాగే ఏర్పాటు చేయడానికని ఎనిమిది కోట్ల డాలర్లు ఖర్చుఅవుతాయి. అస్వాన్ డామ్‌కయ్యే ఖర్చు వందకోట్ల డాలర్లతో పోలిస్తే ఇది ఏమంత ఎక్కువకాదు, అబూసిబెల్ కళాఖండాలను ఎలాగయినాసరే కాపాడటము అవసరమని యునైటెడ్ నేషన్స్ తాలూకు విద్యావైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ సహాయాన్ని ఆపేక్షించింది. ఈ ప్రభుత్వానికి మూడుకోట్ల డాలర్లు అప్పుగానూ గ్రాంటుగానూ ఇవ్వడానికయ సమకూర్చవలసిందిగా సెక్రటరీ జనరల్ విజ్ఞప్తిచేశారు. ఈ ఆలయాల పరిరక్షణ విషయములో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ భారతదేశపు పూర్తి మద్దతు నిస్తుంది. మానవ చరిత్రలో అతి ప్రాచీన వైభవోపేతమయిన నాగరికతలలో ఒకదానితాలూకు అవశేషాలు కాపాడాలన్న ఆరాటము కృషి లేకుండా పూరికే నామరూపాలు లేకుండా నశించిపోవడానికి వీలులేదు.

ఇక్కడ మనదేశంలో నాగార్జున సాగరు డామ్‌నిర్మాణం చేపట్టినప్పుడు మనకు ఇలాంటిసమస్యే ఎదురయింది క్రీస్తుశకం మూడవశతాబ్దానికి చెందిన ఆచార్య నాగార్జునుడు నిర్మించిన స్థూపాలు, ఆరామాలు, విశ్వవిద్యాలయము వంటి బౌద్ధశిల్పాల తాలూకు శిథిలాలు ఈప్రాజెక్టు మూలముగా నీటిలో మునిగిపోకుండా రక్షించడానికని అని ఉన్నచోటనుంచి మరోచోటికి తరలించే కృషి జరుపుతున్నాము కూడా మనం.

పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ వ్యవహారం

ఫీల్డు మార్షల్‌గా ఉంటూ రాజకీయ పార్టీతో సంబంధం పెట్టుకున్నందుకు విమర్శ

రావల్పిండి, జూన్ 21

పాకిస్తాన్ సైన్యపు ఫీల్డుమార్షల్‌గా ఉంటూ ఒక రాజకీయ పక్షంతో ప్రసిడెంట్ అయూబ్‌ఖాన్ సంబంధాన్ని పెట్టుకోవడము ఎంతవరకు తగును? అన్న ప్రశ్నను గతరాత్రి పాకిస్తాన్ పార్లమెంటులో పలువురు సభ్యులు లేవనెత్తారు.

రక్షణశాఖ పార్లమెంటరీ కార్యదర్శి మహ్మద్ ఖాసిం మాలికుపాకిస్తాన్ సైనిక నిబంధనలు [లిటిడ్ నిబంధనల వంటివేనని అక్కడ ఫీల్డుమార్షల్‌కు రాజకీయాలతో సంబంధము పెట్టుకొనడానికి అనుమతి ఉన్నదని ప్రసిడెంట్ అయూబ్ సైన్యమునుండి సగఉద్యోగ మాత్రమే పొందుతున్నాడని తెలిపారు.

లాలీ వర్గాల సమర్థించి ప్రసిడెంటు అయూబ్ రాజకీయపార్టీతో సంబంధం పెట్టుకున్నారనే పాకిస్తాన్ సైనిక నబంధనలు అతనికి అనుకూలముగా సవరింపబడినవట.

మేజర్ అఫ్సరొద్దీన్ (తూర్పు పాకిస్తాన్) ఒకసార్టీలోరెండు అణాలసభ్యత్వాన్ని పొందడంఫీల్డుమార్షల్ లాంటి హోదాకు తగదని అన్నారు. మియా అబ్దుల్ (పశ్చిమ పాకిస్తాన్) ఫీల్డుమార్షలుగాఉంటూ రాజకీయ పార్టీలోచేరి అయూబ్‌ఖాన్ సరియగు సాంప్రదాయాన్ని ఏర్పరచ లేదన్నారు. చరిత్రను అనుసరించిన ఈవిధానవల్ల ఇతరసైనిక అధికారులు గూడా ఇదేమార్గాన్ని అనుసరించవచ్చని ఇదువల్ల సైన్యములో రాజకీయాలు ప్రవేశించి దేశానికి ఎక్కువహాని జరుగవచ్చునన్నారు.

న్యాయశాఖమంత్రి షేఖ్ ఖుర్షీద్ అహ్మద్ అయూబ్ చర్యను సమర్థించారు. ఫీల్డుమార్షల్ స్మట్స్ ఉదంతాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు.

అడ్డిగ్ మెట్ పాఠశాల విద్యార్థుల ఔదార్యము

హైద్రాబాదు, జూన్ 21

ప్రాథమిక విద్యార్థులు 26-1-68 గణతంత్రదినవ సందర్భమున జాతీయ రక్షణ నిధికై 100 రూపాయలు పోగు చేసి వందిమార్గానికయి దీక్షవహించి ఈ నెల 18వ తేదీన రు. 101 జియ్యా బ్యాంకుకుమణియార్డరుద్వారపంపించినారు. పైరొక్కములో శ్రీ వి. శంకరయ్య విద్యార్థి పోషక సంఘాధ్యక్షులు రు. 25/- విరాళము నొసంగిరి.

ఉపాధ్యాయులు విద్యార్థులకు అండగానిలిచి డబ్బు సేకరణలోదోహదమొనర్చిరి.

లేఖావళి

శిక్షణ పొందని ఉపాధ్యాయుల సమస్య

ఆర్యా,

1-11-1956 తర్వాత ఉద్యోగములో చేరిన ఉపాధ్యాయులకు శిక్షణ వసతి కల్పించక నూతన అభ్యర్థులకు స్టైపండ్ ఇస్తూ ట్రైనింగ్ ఇస్తున్నారు. వీరి శిక్షణ పూర్తి కాగానే ఉద్యోగంలో చేర్చుకొనుటకు ఆర్డులు లభుతారు. దీనివలన 1-11-1956 తర్వాత నియామకమైన కొన్ని వేల మంది ఉపాధ్యాయులు ట్రైనింగ్ కాలేకపోవుటయేగాక నూతన ట్రైనింగ్ పొందిన అభ్యర్థులకంటే ఉద్యోగార్హతలో కూడా తక్కువవారై యుంటారు. కావున ప్రభుత్వమువారు కొన్నివేల మంది ఉపాధ్యాయులకు రానున్న ఈ ముప్పును తప్పించాలని ఇకముందు సదు నూతన అభ్యర్థులకు ఇచ్చు స్టయిఫండు ఉపాధ్యాయులకే ఇస్తూ వారికి వేతనములేని సెలవు ఇచ్చి ట్రైనింగ్ పూర్తిచేసే అవకాశం కల్పించగలరని ప్రార్

నేషనల్ డిఫెన్స్ అకాడమీ

32 వ కోర్సు - 1964 జూలైలో

సైనిక, నౌకా, వైమానిక దళాలలో ప్రవేశమునకై సంయుక్త పరీక్ష

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషను 1963 డిసెంబరు 27, 28 తేదీలలో అహ్మదాబాద్, అలహాబాద్, బెంగుళూరు, భోపాల్, బొంబాయి, కలకత్తా, కటక్, ఢిల్లీ, హైదరాబాద్, జయపూర్, జమ్మూ, మద్రాస్, నాగపూర్, పాటియాల, పాట్నా, పిల్లాంగ్, తిరువనంతపురం మరియు లండన్‌లలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది.

అర్హత : అవివాహితులైన పురుష అభ్యర్థులు మాత్రమే ఈ పరీక్షలో ప్రవేశానికి దరఖాస్తు చేయవచ్చును.

వయఃపరిమితులు : అభ్యర్థులు 1947 జనవరి 2వ తేదీకి ముందు గాని, 1949 జూలై 1 వ తేదీకి తరువాతగాని జన్మించియుండరాదు. ఈ వయఃపరిమితులు ఏ పరిస్థితులలోను సడలింపబడవు.

కనీస విద్యార్హత: మెట్రిక్యులేషన్ లేక దానితో సమానమైనది. అటువంటి పరీక్షకు హాజరైన లేక హాజరు కానున్న అభ్యర్థుల దరఖాస్తులను తాత్కాలికముగా అంగీకరింపబడును.

అభ్యర్థుల ఎన్నిక : ప్రాథమిక పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులు సర్వీసెస్ సెలక్షన్ బోర్డు ముందు ఇంటర్వ్యూకు హాజరు కావాలి.

శిక్షణ : నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ ఉచితముగా ఇవ్వబడుతుంది. ఒక కేడెట్ తండ్రి/సంరక్షకుని నెలసరి ఆదాయం నెత్తం 300 రూపాయలకు మించకుండావు లే ప్రభుత్వము ఆ కేడెట్‌కు ఆర్థిక సహాయాన్ని కూడా మంజూరు చేస్తుంది.

దరఖాస్తు ఫారములు : దరఖాస్తుఫారములు, పూర్తి వివరాలు, సమీపములోవుండే రిక్రూటింగ్ ఆఫీసు, మిలిటరీ సబ్-ఏరియా హెడ్ క్వార్టర్సు లేక నేషనల్ కేడెట్ కోర్ యూనిట్‌నుండి ఉచితముగా లభిస్తాయి.

దరఖాస్తు ఫారములు సెక్రటరీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ధోల్‌పూర్‌హౌస్, డి. హెచ్. క్యు. పోస్టాఫీసు, న్యూఢిల్లీ-11 అనే చిరునామాకు మనియార్డరుద్వారా 1 రూపాయి (ఇది తరువాత ఫీజుక్రింద సరిపెట్టబడుతుంది) పంపి పొందవచ్చును. పోస్టల్ ఆర్డర్లు, చెక్కులు, కరెన్సీ నోట్లు అంగీకరింపబడవు. మనియార్డరు కూపనుపైన "నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్ష, డిసెంబరు 1963" అని వ్రాసి, అభ్యర్థి తన పేరును, పూర్తి పోస్టల్ చిరునామాను విడివిడి అక్షరాలతో వ్రాయాలి.

దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ : భారత దేశములో నివసించేవారికి 1963 జూలై 29, విదేశాలలోను, అండమాన్, నికోబార్ దీవులలోను నివసించే వారికి 1963 ఆగస్టు 12.

DA 63/97

బహిరంగ వేలం

దిగువ నుదాహరించబడియున్న వస్తువులను హైదరాబాద్ సైఫాబాద్ లోని పోలీస్ కమ్యూనికేషన్స్ సూపరింటెండెంట్ కార్యాలయములో (ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు కాంపౌండ్) 29-6-1963 శనివారం ఉ॥ 11-0 గం॥ బహిరంగ వేలంలో అమ్మబడును.

"బ్యాటరీలు 6 వోల్టు హెచ్‌డ్యూటీ, కమ్యూనికేషన్ రిసీవర్లు, ఛార్జింగ్ ఇంజన్లు అనేకరకముల వాల్స్ డైనమోటార్సు, రికార్డర్లు, బ్యాటరీ ఛార్జర్స్, మరియు ఇతర అనేకరకముల అలైడ్ రేడియో విడిభాగములు, కంపోనెంట్స్ అసెసరీస్ మొదలగునవి"

పైన పేర్కొనబడిన వస్తువులను 28-6-1963 శుక్రవారం మ॥ 12-0 నుండి 16-0 గం॥ మధ్యన తనిఖీచేసుకోవచ్చును నగదుచెల్లించువట్టి ఎక్కువ పాటదార్లకు మాత్రమే వస్తువులుఅమ్మబడును.

సూపరింటెండెంట్ తరపున,

పోలీస్ కమ్యూనికేషన్స్: హైదరాబాద్-(ఆం. ప్ర.)

టెండర్ నోటీస్

మా షక్కర్‌నగర్ ఫ్యాక్టరీలో గోనెసంచుల బేళ్ళు అన్‌లోడింగ్, ఎరువుల లోడింగ్ అండ్ అన్‌లోడింగ్ వంటచెఱకు అన్‌లోడింగ్ మరియు కుప్పచేయుట మొదలగు వివిధపనుల నిర్వహించుటకై సీల్డుటెండర్లు కోరబడుచున్నవి పూర్తి సమాచారము టెండర్ నిబంధనలను యీ కార్యాలయము నుండి పనిరోజులలో పొందవచ్చును. కోరబడిన డిపాజిట్ పైకం రు: 500/- లతో సీలుచేయబడిన టెండర్లు 25-6-1963 సా॥ 4-0 గం॥ లోపు దిగువ సంతకం చేసినవారికి అందజేయవలెను.

పర్చేజ్ ఆఫీసర్

దినిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్;

పోస్టుబాక్స్ నెం: 1. ఖైరతాబాద్,

ఫతేమైదాన్ రోడ్: హైదరాబాద్-దక్కన్.

18 వ వారం!

శాస్త్రీయమైన సంగీతమునిచ్చు ఉత్తమగాథా చిత్రం

పుష్ప పిక్చర్స్ వారి :

తాజ్ మహల్ (ఈస్ట్‌మన్ కలర్)

ప్రభాత్-హైదరాబాద్

ఆటలు: 2-15, 6-30, 9-30. —విజయ రిలీజ్.

12 వ సంయుక్త వారం

అనుపమా వారి

ఈడూజోడూ (తెలుగు)

★ జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంత, మణిమాల.

రీగల్- ఖైరతాబాద్ వెంకటలక్ష్మి- భమ్మలమెట్

ఆటలు: 2-30, 6-00, 9-30.

తదుపరి మార్పు: రహత్ మహల్- ముషీరాబాద్

జి. ఆర్. టాకీస్- హన్మకొండ

6వ వారం శ్రీరామా-వరంగల్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.



హైదరాబాద్-ఎ

ఆదివారం జూన్ 23

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, విజయవాడనుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి 7-45 పి.ఎస్. భోటికర్: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలు పాటలు, 9-00 బచ్చోంకీలియే, 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 పాదేశ్ సుగంసంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, 3-00 పరీక్షణ నాటిక రచన: ఎస్. కేశవస్వామి, 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగర వాణి నగర ప్రోత్సాహకులకు, 7-00 తె-వా, 7-15 మెహఫిల్-ఇ-షేర్: స్త్రీయకవిత (ఉర్దూ), 7-30 హైదరాబాద్ బి రిలే, 8-00 చిత్రసీమ, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-45 పి.ఎస్. భోటికర్: వయొలిన్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 సుగంసంగీత్, 10-00 పి.ఎస్. భోటికర్: వయొలిన్ 10-30 ఆ-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ రిలే, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ రిలే, 8-30 మండాబలరామశర్మ: వేణువు, ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణ్ మృదంగము 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ రిలే, 12-10 ఎమ్.ఎస్. వసంతకుమారి, 2-20 హైదరాబాదు ఎ రిలే, 4-00 ప్రసారస మాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ రిలే, 6-20 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగం, (విజయవాడ నుండి రిలే), 7-10 విరామ సంగీతం, 7-45 జి.ఎస్.ఎస్. రాఘవన్ గారి శైవానిన్న, నేడు అనుఆంగ్ల ప్రసంగమునకు తెలుగు, 8-00 హైదరాబాద్ ఎ రిలే, 9-15 ఆంగ్లంలో, 9-30 హైదరాబాదు రిలే, 10-00 సంగీతామృతం, 10-30 హైదరాబాదు ఎ రిలే, 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా 7-15 నేటివిశేషం, 7-20 సంగీతశిక్షణ 7-30 అమరవాణి (హైదరాబాదు నుండి రిలే), 7-45 త్యాగరాజకృతి సయాన్నాయ: ఎస్.గోపాలకృష్ణం, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హరిత్యాశంకర రామదాసింహశాస్త్రి 1-00 రంగవల్లి, హైదరాబాద్ నుండి రిలే,) 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 నిరీక్షణనాటిక, (హైదరాబాదు నుండి రిలే) 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసిద్ధసంపాదకుడు: ముట్నూరికృష్ణారావు ప్రసంగము భావరాజునరసింహారావు, 7-45 హైదరాబాదు రిలే 8-00 ఎమ్. డి. భాశింసాహెబ్: క్లారినెట్ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్ యెల్లా వెంకటేశ్వరరావు: మృదంగం, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 ఫిల్మ్ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 లలిత సంగీతం: పోతా ప్రియంవద 10 ఎమ్. మా డామణి, 10-30 ఆ-వా, 10-35 ప్రసార సమాప్తి.

పర్వత భాగం కూలి 30 మంది మృతి

పియోల్, జూన్ 21

ఇక్కడికి పర్వత భాగం కూలిన ఫలితంగా 30 మంది మరణించారని, 47 గురికి గాయాలు తగిలినట్లు పోలీసు వార్తలు తెలుపుతున్నాయి. ప్రచండమైన తుఫాను వీచిన లితముగా 3400 ఇళ్ళకు శీఘ్ర నష్టము కలిగింది.

లండన్‌లో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ విందు

లండన్, జూన్ 21

నిన్న సాయంత్రం భారత హైకమిషనర్ ఎమ్. సి. ఛాగ్లా ఇంట రాష్ట్రపతి డాక్టరు ఎస్. రాధాకృష్ణన్ విందు ఇచ్చారు. ఈ విందుకు దాదాపు 500 మంది అతిథులు హాజరయినారు వీరిలో బ్రిటిష్ మంత్రిమండలిసభ్యులు దౌత్య ప్రతినిధులు ఇతర ప్రముఖులు కలరు.

బందరుకు ఎలక్ట్రిసిటి ప్రసారములో అవక తవకలు

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి వద్దకు రాయబారం వెళ్ళడానికి సంకల్పం

(గోలకొండపత్రిక విలేఖరి)

బందరు, జూన్ 21

బందరు మునిసిపాలిటీ ఆధీనములో ఉన్న విద్యుత్‌శాఖను ప్రభుత్వం తమ స్వాధీనము చేసుకొన్నప్పటినుంచి వీధి దీపాలు సరిగా వెలగడములేదని యీ మధ్య నూరీ అధ్వాన్నస్థితిలో ఉండడం నగర వీధులలో దీపాలు లేకపోవడము వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురికావలసివస్తున్నదని ప్రతిరోజు విద్యుత్ ప్రసారానికి అనేకసార్లుఅంతరాయాలు అధికముగా కలుగుతున్నాయని, యీ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళాలని పురపాలకసంఘ సభ్యుల సమావేశములో శ్రీనాయుడు, నాగేశ్వరరావు కోరిన ఫలితముగా పై విషయాలను ఆ శాఖకు సంబంధించిన రాష్ట్రమంత్రివర్గకు రాయబారము వెళ్ళడానికి మునిసిపల్ చైర్మెన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు వైస్ చైర్మెన్ శ్రీ ఆకునూరి రామారావు మాజీ చైర్మెన్ శ్రీ కోళ్లపర్తి నరసింహారావు, శ్రీ విన్నకోట వెంకటస్వామినాయుడు, శ్రీనాయుడు నాగేశ్వరరావు కమిషనర్ శ్రీమిర్జాఅన్వర్ బేగ్ గార్లతోకూడిన ఒక రాయబార వర్గాన్ని యేర్పాటు చేశారు. ఈకమిటీ త్వరలో హైదరాబాదు వెళ్ళి పై ఇబ్బందులను పొందుపరిచి ఒకవినతిపత్రాన్ని రాష్ట్రమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి సమర్పిస్తారు. విద్యుచ్ఛక్తి వాడకము రేట్లను తగ్గించాలని బందరులోని వీధి దీపాల నిర్వహణను తిరిగి పురపాలక సంఘానికి అప్పగించాలనికూడా వినతి పత్రములో పేర్కొంటారు.

ఉధాంట్‌కు మలయా ఇండోనీషియా, ఫిలిప్పీ ప్రభుత్వాల విజ్ఞప్తి

న్యూయార్కు, జూన్ 21

మలేసియా సమాఖ్య గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవడానికిగాను ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉధాంట్ స్వయముగా సారవాక్, బ్రూనీ ప్రాంతాలు సందర్శించవలసిందిగా మలయా, ఇండోనీషియా, ఫిలిప్పైన్స్ ప్రభుత్వాలు సూచించినట్లు తెలుస్తున్నది.

ఈ సమాఖ్యవల్ల మలయా, సింగపూరు, బ్రూనే, బోర్నే, సారవాకు సంలీనం చేయబడుతాయి. ఇది ఆగస్టు 31 నుండి అమలులోనికి వస్తుంది.

తూర్పు పాకిస్తాన్‌లో నదుల పొంగు

పలుపురి మృతి, ఇండ్లుకూలి నిరాశ్రయత

ఢక్కా, జూన్ 21

గడచిన ఐదురోజులనుండి భారీ వర్షాలు కురుస్తున్నందున తూర్పు పాకిస్తాన్‌లోని నదులన్నీ పొంగి ఈ మధ్య వచ్చిన తుఫానుకు తోడుగా మరొక ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయి.

వరద నీటిలో చాలామంది మునిగిపోయారని పలుపురు నిరాశ్రయులైనారని వందలఎకరాల పంటభూములు జలమయమైనాయని అధికారికంగా సమాచారమందినది. కోస్తా పట్టణాలకు ఆహార పదార్థాలు ఇతర అవసర సరకుల సరఫరాను పైన్యం చేపట్టింది. పాకిస్తాన్ ఆర్థిక మంత్రి మహ్మద్ షోయాబ్ ఈ మధ్య వచ్చిన తుఫానులో 7300 మంది చనిపోయారని మరో 4 వేల మంది అచూకీ తెలియడం లేదని ఈ మధ్య రావల్పిండిలో పార్లమెంటు సమావేశమందు తెలిపారు.

ఇండియాకు అండగా ఉండటం అవసరమే

కొత్త రాయబారి బౌల్సు ఉద్ఘాటన

సాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 21

ఇండియాలో అమెరికా కొత్త రాయబారి చెస్టర్ బౌల్స్ బుధవారం నాడు ఇండియాకు బయలుదేరారు. ఆయన ఇక్కడ బయలు దేరేముందు ఒక సభలో మాట్లాడుతూ ఇండియా స్వతంత్రముగా, బలముగా ఉండటము అమెరికా ప్రయోజనాల దృష్ట్యా కూడా అవసరమన్నారు.

"మనకు ఐరోపా స్వతంత్రముగా ఉండటం ఎంత ఉపయోగమో ఇండియా బలముగా ఇండటంకూడా అంత మంచిది" అన్నారాయన.

ఉత్తర కాలిఫోర్నియా ప్రపంచ వ్యాపారాల సంఘ సమావేశములో ప్రసంగిస్తూ శ్రీ బౌల్స్ మంగళవారం నాడు, ఇండియా-అమెరికాల మధ్య సత్సంబంధాలు స్థిరంగా ఉండటానికి పరస్పరం ఒకరిపట్ల ఒకరు గౌరవము చూపుకొంటూ ఉండటం కారణమన్నారు. అమెరికా ఇండియాకు సహాయం చేస్తున్నదంటే దాని స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛను, ఆర్థిక స్థితిని బలపడేట్లు చేయటానికే గాని ఇండియా మీద దాస్యాన్ని రుద్దటానికి కాదని అన్నారు.

దురాక్రమణ తత్వం కల్గిన బలమైన చైనా తన ఈ దురాక్రమణ గుణాన్ని ఇండియా విషయంలోనే గాక ఇతర దేశాల మీద కూడా చూపవచ్చుననీ, పీపింగు ప్రభుత్వం ఇండియా మీదకు, దక్షిణాసియా దేశాల మీదకు కాలు దువ్వుతున్నంత కాలం దానిని అమెరికా గుర్తించలేదు అని స్పష్టపరిచారు కొత్త అమెరికన్ రాయబారి.

"ఇండియాకు బృహత్ సమస్యలు విస్తారముగా ఉన్నవి. ఒకప్పుడయితే ఈ సమస్యలు తీరేవేనా అన్న అనుమానము కలుగుతుండేది. ఇప్పుడు ఇవి తీరేవేనని నాకు అనిపిస్తున్నది" అన్నారు.

పదేళ్ళనాడు తాను మొదటిసారి ఇండియాలో రాయబారిగా పనిచేసి వెళ్ళిన తరువాత ఈమధ్య కాలములో ఇండియా పారిశ్రామిక, వ్యావసాయక రంగాలలో సాధించిన విజయాలను ఆయన మెచ్చుకొన్నారు. ఇండియా తన లక్ష్యాలను సాధించుకొనటములో ప్రయివేటు పెట్టుబడులు గొప్ప భూమికి నిర్వహించగలవు అని అంటూ తాను 25 అమెరికన్ వ్యాపార సంస్థల వారితో ఇండియా-పాకిస్తాను దేశాలలో పెట్టుబడులు పెట్టే విషయమై మాట్లాడానన్నారు.

పాతికేళ్ళ పరిశ్రమలను ఏర్పాటు చేసుకొంటే ప్రయివేటు రంగం పెట్టుబడులు "దేశ నిర్మాణానికి ఉత్తమ సాధనాలు" అన్నారు. ప్రయివేటు పెట్టుబడులు ఇతోధికముగావస్తున్నవని కూడా చెప్పారు. శ్రీ బౌల్సు ప్రెసిడెంటు నౌక "ప్రెసిడెంట్ క్లీవ్‌లెండు" లో బయలుదేరారు. జపాను వెళ్ళి అక్కడినుంచి ఇండియా చేరతారు.

మహబూబ్ నగరు కలరా ప్రమాదం: గవర్నరు ప్రకటన

హైదరాబాద్, జూన్ 21

మహబూబ్‌నగరు జిల్లాకు కలరా వ్యాధివల్ల ప్రమాదము ఉన్నదనీ ఆంధ్రప్రదేశ్ గవర్నరు ప్రకటించారు.

అంటు వ్యాధుల చట్టములో పేర్కొనబడిన అన్ని అధికారాలను వినియోగించు కోవడానికి ఆరోగ్య శాఖాధికారికి గవర్నరు అనుమతి ఇచ్చారు.

కోసీనదికి మరోమారు పరదలు: గ్రామాలమునక

పాట్నా, జూన్ 21

ఈ నెలలో రెండవతూరి కోసీనది ఉధృతముగా విజృంభించింది. సహారా దర్భాంగా జిల్లాలలో దిగువ ప్రాంతాల నగల గ్రామాలు మునిగి పోయినవి.

మంచిర్యాలలో జి. సంజీవరెడ్డికి ఘన స్వాగతం

ఆదిలాబాదు, జూన్ 21

ఆంధ్రప్రదేశ్ ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు, శాసన సభ్యుడు అయిన శ్రీ జి. సంజీవరెడ్డికి జూన్ 18 నమంచిర్యాల రైల్వేస్టేషనులో మంచిర్యాల సిమెంటు వర్కర్స్ ఉద్యోగుల సంఘము కార్యకర్తలు ఘనస్వాగత మిచ్చారు.

వర్కర్ల డిమాండ్లను, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శ్రీ సంజీవరెడ్డి మేనేజ్‌మెంటుతో చర్చించారు.

తర్వాత ఒకవర్కర్ల సమావేశంలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెస్ వైఖరిని శ్రీ రెడ్డి విమర్శించారు.

ఆయన రామగుండంలో జరిగిన ఒక సభలో కూడా మాట్లాడారు.

బాల ప్రేమికుల ఆత్మహత్య

న్యూఢిల్లీ, జూన్ 21

ఇక్కడ ఇద్దరు బాల ప్రేమికులు ఆత్మహత్యచేసుకున్న ఉదంతం తెలియవచ్చింది. హరీష్ వయస్సు 16½ వత్సరాలు, ఇందు 14 సంవత్సరాల వయస్సుకలది. వీరి కుటుంబాలు సబ్జి మండివర్గగల ఆర్యపురాలో ఒకేభవనములో నివశిస్తూవుండేవి. వీరి తల్లిదండ్రులు ఈ ఇద్దరి స్నేహాన్ని అక్షేపించి తరచుగా కలువనివ్వలేదు. దీనిపై నిరాశచెంది వీరు ఇంటి పైఅంతస్తుకువెళ్ళి విషం త్రాగగా బాలిక ఇంట్లోను, బాలుడుఆస్పత్రిలోను అసువుల బాశారు.

నేటి రాత్రి

వాట్లా ప్రొడక్షన్స్:

పరువు - ప్రతిష్ఠ

(తెలుగు సాంఘిక చిత్రం)

తా॥ అంజలిదేవి, ఎన్.టి.రామారావు, కన్నాంబ, గుమ్మడి, గిరిజ, రేలంగి, సూర్యకాంతం.

జగత్ - సైదాబాద్

ఆటలు : 3-15, 6-30, 9-30.

6 వ సంయుక్త వారం

మధురమైన సంభాషణల విని ఆనందించండి.

వాసు ఫిల్మ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాషిణి.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్- హైదరాబాద్

మనోహర్- సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

"మేడమీదనుంచి ఒక్కసారి కిందికి చూడాలని వుంది—ఒక్కసారి!"

—ఇలాంటి ఊహలు వచ్చేవారిని ఎప్పుడైనా చూచారా? బంగారంకంటె విలువైన ఇలాంటి సన్నివేశాలు ఎన్నో గల—

అనురూపా వారి:

అనురాగం

నేడే చూడండి!

మళ్ళీ జన్మలో పురుషజేరు!!

దర్శకుడు: రామినీడు. మాటలు: ఆత్రేయ.

పాటలు:

ఆత్రేయ, మల్లాది, కొసరాజు, నారాయణరెడ్డి.

సంగీతం: పెండ్యాల. కెమెరా: సి. నాగేశ్వరరావు

నిర్మాతలు: టి. హనుమంతరావు, డి. సూర్యనారాయణ.

నటీనటులు:- భానుమతి, జి. వరలక్ష్మి, గుమ్మడి, హరనాథ్, జానకి, వాసంతి, గిరిజ, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, ఛాయాదేవి, కె. వి. ఎస్. శర్మ, వై. వి. రాజు.

విజయవంతంగా సంయుక్త 4 వ వారం నడుస్తున్నది!

సాగర్ & ప్యారడైజ్

(హైదరాబాద్) (ఎయిర్ కండిషన్డు (సికింద్రాబాద్)

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

లక్ష్మి-వరంగల్లు రోజ్-కరీంనగర్

(S. K. P) —వాణీ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

అదనముగా చేర్పబడిన వాటితో క్రొత్త ప్రింటు

కె. ఆసిఫ్స్ ఉత్తమ సాంఘిక చిత్రం

మొగలే-ఆజం

తా: దిలీప్‌కుమార్, మధుబాల, పృథ్వీరాజ్.

అంజలి- (డిలక్స్ థియేటర్) సికింద్రాబాద్

ఆటలు : 2-30, 6-15, 9-30.

స్త్రీలకు ప్రత్యేక వసతి గలదు.

ఫారం 7.

నెం. R. 5/641/L.A./61 తేది: 12-6-1963.

(ఇండియా) 1894 యొక్క ల్యాండ్ ఎక్విజిషన్ చట్టం 1 లోని సెక్షన్లు 9 (3) మరియు 10 ప్రకారం ప్రకటన

విషయం: సైఫాబాద్‌లోని రవీంద్రభారతి థియేటర్‌కు అదనపు స్థలం పొందుట గురించి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్: ల్యాండ్ ఎక్విజిషన్: హైద్రాబాద్ జిల్లా.

(ఇండియా) 1894 యొక్క చట్టం 1 లోని పేర్కొనబడిన ప్రజాహిత కార్యక్రమమునకై కోరబడియున్నట్టివి. దిగువ నుదాహరించిన జాబితాలు పేర్కొనబడిన స్థలముల పొందుటకై రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనను ఇందుమూలముగా తెలియజేయనైనది. కావున సంబంధించినవారు లేక వారి ఏజంట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఎక్విజిషన్) వారి సమక్షములో 28-6-1963 సా॥ 2-30 గం॥ హాజరయి.

సహజమైన కారణముల చూపుచు

మీరు లేక మా అధికారం పొందిన ఏజంటుచే సంతకంచేయబడిన వ్రాతపూర్వకమైన జాబితా (స్థలములలో అట్టి వాటివివరములతో అభిలాషగలట్టి నష్టపరిహారపు పైకం (మరియు (సవయిన) చట్టంయొక్క 8 వ సెక్షన్ ప్రకారం కొలతలలో మీకు గల అభ్యంతరములు మరియు వీలైనట్టి వాటిని స్థలంలో తమకు హక్కుగలిగియున్న ప్రతివ్యక్తి పేరు లేక తోటిఆస్తిదారు, సబ్ అధికారి, తాకట్టు, కిరాయదారు లేక ఇతరవిధంగా కలిగియున్న అధికారము మరియు కిరాయలు లాభములు పొందియున్నవి లేక జాబితాతేదికి రాబోవు మూడు సంవత్సరములలో పొందబడనట్టి వాటి వివరములన్నియు జాబితాలో పేర్కొనవలెను.

స్థలముల వివరములు

తాలూక	గ్రామము	రిజిష్టర్ కలిగియున్న యజమాని పేరు లేక స్థలములో అధికారం గల యితర వ్యక్తి.	ఇనాం, అయాన్, లేక ఆం. దారి	తడి లేక పొడి	స్థలం నెం.	విస్తీర్ణం	అసెస్ మెంట్ రుసుములు	రిమా
1	2	3	4	5	6	7	8	9
హైదరాబాద్	ఖైరతాబాద్	క్యాప్టన్ డా॥ బి. వి. రావు భార్య శ్రీమతి అనసూయాదేవి.	పట్టా	ఇతి స్థలం	ప్లాట్ నం. 18	70.77 చదరపుమీటలు	—	—

నోటు :- నష్టపరిహారమునకు క్లెయిమ్ నిరాకరించిన లేక అట్టి క్లెయిమ్ చేయుటకు సరైన కారణం చూపక వదిలివేసిన, మీ దరఖాస్తులో చూపబడియున్న వివరణకు కోర్టులో అట్టి నష్టపరిహారంపైన పంపించబడును. చట్టం యొక్క 11 సెక్షన్‌లో కలెక్టర్ పరిష్కరించిన పైకానికి సంబంధించిన పరిస్థితులోను యివ్వబడును.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

ల్యాండ్ ఎక్విజిషన్, హైదరాబాద్ జిల్లా.

విద్యాశాఖ ప్రకటన

హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని ప్రభుత్వ శిక్షణ కళాశాలలో 1963-64 సం॥ లో హిందీ పండిట్ల శిక్షణకోర్సులో ప్రవేశమునకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుదార్లు దిగువ నిబంధనల నిర్వహించి ఆమోదించవలెను.

(1) 1-6-1963 ప్రకారం లెక్క వేయబడిన వయస్సు 16 మరియు 25 సం॥ మధ్యన వుండవలెను.

(2) ఉద్యోగంలో లేకుండా నవీనమైన అభ్యర్థులకు ప్రాధాన్యత గలదు.

(3) దిగువ నుదాహరించిన విద్యాయోగ్యతలలో పదయిన కలిగియున్నట్టి అభ్యర్థులు కోర్సులో ప్రవేశమునకు అర్హులు.

(ఎ) హిందీ ప్రత్యేక సబ్జెక్టుగా గుర్తింపబడిన ఇండియన్ యూనివర్సిటీ బి. ఎ. లేక బి. ఒ. ఎల్. డిగ్రీ.

(బి) హిందీలో బి. ఎ. కు సమానముగా విద్యాశాఖచే గుర్తించబడిన వాలంటరీ ఆర్గనైజేషన్స్ హిందీపరీక్ష ప్యాసయినట్టి మెట్రిక్యులేట్లు, ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి. ప్యాసయినవారు.

(సి) యూనివర్సిటీ చట్టంచే హిందీ అవార్డులో ఓరియంటల్ టైటిల్ ప్యాసయిన మెట్రిక్యులేట్లు లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి. ప్యాసయినవారు.

(4) అభ్యర్థులకు 9 మాసములకు ప్రతి నెల రు. 40/- స్టయిఫండ్ చెల్లించబడును.

(5) ఎన్నికయిన అభ్యర్థులు కాలేజీలో ప్రవేశించుటకు పూర్వం నిబంధనల ప్రకారం అగ్రిమెంటు, సెక్యూరిటీ బాండ్లు వ్రాసి యివ్వవలెను,

(6) ప్రవేశపు సమయంలో సంవత్సరమునకు ప్రత్యేక రుసుము రు. 50/- చెల్లించవలెను.

(7) దరఖాస్తులు పంపుటకు ఆఖరి తేది 29-6-1963.

(8) నిర్ణీతకాలంలో పంపబడిన దరఖాస్తుల అభ్యర్థులందరికి హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని ప్రభుత్వ శిక్షణ కళాశాలలో 5-7-1963 ఉ॥ 11-0 గం. ఇంటర్‌వ్యూ గలదు.

(9) నిర్ణీతఫారములు లభించవు. అభ్యర్థులు దిగువ నుదాహరించిన సమాచారమును దరఖాస్తులలో పేర్కొనవలెను.

(ఎ) తండ్రిపేరుతో దరఖాస్తుదారుని పేరు (బి) విద్యాయోగ్యతలు
(సి) పుట్టిన తేది (డి) పోస్టల్ అడ్రసు.

నోటు: (1) అర్హత కలిగినట్లు మెడికల్ సర్టిఫికెట్‌తో దరఖాస్తులపెంట సర్టిఫికెట్ కాపీలు జతపరచి పంపవలెను.

(2) దరఖాస్తులు ప్రిన్సిపాల్ ప్రభుత్వ శిక్షణ కళాశాల బషీర్‌బాగ్, హైదరాబాద్ అడ్రసుకు పంపవలెను.

(3) ఇంటర్‌వ్యూ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు చూపవలెను.

(4) హైదరాబాద్, హిందీ ప్రచార సభయొక్క హిందీ విద్వాన్ మరియు దక్షిణ భారత హిందీ ప్రచారసభయొక్క భాషాప్రవీణ బి. ఎ. కు సమానం.

(సం) ప్రిన్సిపాల్
ప్రభుత్వ శిక్షణ కళాశాల
హైదరాబాద్ (ఆం.ప్ర) : 14-6-63

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 21-6-1963.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క నిలిపి వేయబడిన సమావేశము 25-6-1963 మంగళవారం సా॥ 3-0 గం॥ దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో జరిపి దిగువ అంశములు చర్చించబడును.

ఎజెండా నెం. 32 తేది 22-5-1963 అంశములు 13 నుండి 57 వరకు.

ఎజెండా నెం. 33 తేది 27-5-1963 అంశములు 58 నుండి 62 వరకు.

కార్యదర్శి.

13 వారం
బసంత్
హైదరాబాద్
నటరాజ్
సికింద్రాబాద్

అతితా దేవజ్యోతి ఫిలిమ్స్ వారి
లవకుశ
సంపూర్ణ కలర్ చిత్రం
చిత్రానువాదం దర్శకత్వం
ఎ.సంకరరెడ్డి, సి.పుల్లయ్య, సి.యస్.రావు
ప్రతి రోజూ 3 ఆటలు...
2.గం॥ 6.గం॥ 9.45,గం॥
BS

పేద బాలగాయకుడు - మంత్రి

కడప, జూన్ 21

మిరిసలవంటి వస్త్రాలు ధరించి పేద తనం ఉట్టిపడుతున్న ఒక బాలుడు, మంత్రి దృష్టి నాకర్షించి, చివరకు తన గాన మాధుర్యంతో ప్రజలను రంజింపచేసిన సంఘటనఒకటి కడపలో జరిగింది.

ఈనెల 17 వ తేదీ సోమవారము నాడు కడపలో ఆకాశవాణి అనుబంధ కేంద్ర ప్రారంభోత్సవ సందర్భముగా భారత ప్రభుత్వం తాలూకు క్షేత్ర ప్రచార యూనిట్ బహిరంగ ప్రదేశములో సాంస్కృతిక ప్రదర్శనం ఏర్పాటు చేయగా దానికి రేడియో, సమాచార మంత్రి శ్రీ బి. గోపాల రెడ్డి కూడా హాజరయ్యారు. మంత్రి దృష్టి నాకర్షించటానికి రాజు అను ఒక బాలుడు ప్రయత్నించాడు. అతనికి విద్య రాదు; పేదవాడు, 14 సంవత్సరాల వయసుంటుంది. మంత్రి వద్దకు పోకుండా అతన్ని అక్కడివారుఅటకాయించారు. అయితే అతని పట్టుదలకు తగు ఫలితం లభించింది. డాక్టర్ గోపాలరెడ్డి ఆ పిల్లవానిని చూచి తన వద్దకు పిలిచి, "ఏం కావాలనీ అడిగారు." "సర్ నాకు పాట పాడాలని వుంది" అన్నాడు; పంపాడశావనిమంత్రి అడిగారు. వెంటనే ఆ పిల్లవాడు తెలుగులో జానపద గీతాలను, సినిమా రాగాలను పాడగలనన్నాడు.

డాక్టర్ రెడ్డి ఒక పాట విన్నారు; బాగుంది; ఆపిల్లవానిని స్టేజిమీదనుంచి పాడించమని అక్కడున్న అధికారులకు చెప్పారు. ప్రక్కన ఆర్కెస్ట్రా వుండగా ఆ పిల్లవాడు రెండు పాటలు పాడాడు. ప్రేక్షకులు ఆనందభరితులయ్యారు. తనకు అదృష్టం పండినందుకు రాజు సంతృప్తి చెందాడు.

నవీపేట బ్లాకులో కర్షకులకు 50 వేలు విలువచేసే విత్తనాలు, ఎరువులు పంపిణీ

నిజామాబాదు, జూన్ 21

నవీపేట పంచాయతీ సమితిలోని వ్యవసాయదారులకు 1962-63 వ సంవత్సర కాలంలో దాదాపు 50 వేల రూపాయలు విలువచేసే 2710.11 మణుగుల మేలురకం విత్తనాలు, 68,462.10 మణుగుల ఎరువులు పంపిణీ చేయబడ్డాయి.

అదే కాలంలో 178 మేలురకం పనిముట్లు పంపిణీ చేయడమేకాకుండా 18210 ఎకరాల భూమి జపాన్ పద్ధతి వరిసాగు క్రిందికి తీసుకరాబడింది.

తకావీ అప్పులక్రింద 20 వేల రూపాయల పంపిణీ చేయబడ్డాయి. ఎనమిది బావులకోసం 6 వేల రూపాయల సబ్సిడీ మంజూరు చేయబడింది. మరో నాలుగు పాఠశాలలు ప్రారంభించబడినవి.

పట్టాలు తప్పినందుకు 9 గంటలు ఆలస్యంగా రైలు రాక

విజయవాడ, జూన్ 21

సెంట్రల్ రైల్వేలోని కాజీపేట స్టేషన్ అవతల రైలు పట్టాలుతప్పిన కారణంగా నిర్దిష్ట సమయానికి 9 గంటలు ఆలస్యంగా నేటి ఉదయం విజయవాడకు చేరుకుంది.

ఢిల్లీ నుండి వచ్చే జనతా ఎక్స్‌ప్రెస్ సరిహద్దైన సైముకు వచ్చినది. పట్టాలు తప్పటానికిగల కారణాలు ఏవీ తెలియరాలేదు.

చైనా ఆరోపణలు పూర్తిగా అబద్ధం

భారత ప్రభుత్వ నోట్

న్యూఢిల్లీ, జూన్ 21

చైనా జాతీయ దినోత్సవం నాడు (1962 అక్టోబరు 11) చైనా దౌత్య కార్యాలయం ఆవరణ అవతల శాంతియుతంగా జరిగిన ప్రదర్శనలకు భారత ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని చైనా దౌత్య కార్యాలయముచేసిన ఆరోపణ పూర్తిగా అబద్ధమనీ భారత ప్రభుత్వం తోసివుచ్చింది.

1963 మే 27 నాడు చైనా విదేశాంగ కార్యాలయం పంపిన నోట్‌కు సమాధానముగా భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ పంపిన నోట్‌లో ఈ తిరస్కృతి తెలియజేయబడింది.

ఆరు నెలలు గడిచిన అనంతరం ఈ విషయాన్ని తిరిగి ప్రస్తావనకు తీసుకరావడంవల్ల చైనా ప్రభుత్వపు అసలు ఉద్దేశ్యం బయట పడుతున్నదనీ, ఈ నోట్‌లో పేర్కొనబడింది.

కర్నూలు ఓవర్‌టాంకు

కర్నూలు, జూన్ 21

కర్నూలు రైల్వే స్టేషనుదగ్గర ప్రభుత్వము నిర్మించే ఓవర్‌టాంకును (దాదాపు రు. 1.80 లక్షల ఖర్చు) ఈ నెలాఖరున మున్సిపాలిటీకి స్వాధీన పరచగలరని చీఫ్ ఇంజనీర్ మున్సిపల్ చైర్మన్ శ్రీ పాలాది రామయ్యకు తెల్పినట్లు ప్రకటించారు. దీనివల్ల నీరు సరఫరా సాఫీగా జరుగును. (స్వ. వి.)

ఈపేడు రాష్ట్రములో వరిపంట పరిస్థితి

హైదరాబాద్, జూన్ 21

ఆంధ్రప్రదేశ్‌లో 1962-63 సంవత్సరకాలంలో మొత్తం 75,32,400 ఎకరాలలో వరిపంట పండించబడింది. లోగడ సంవత్సరాలకన్న వర్తమాన సంవత్సరములో 4 శాతము ఎక్కువ ఎకరాలలో వరిసేద్యం చేయబడింది.

కృష్ణా, గుంటూర్, నెల్లూరు, చిత్తూరు జిల్లాతోసహా ఆంధ్రప్రదేశ్ కోస్తాలో జిల్లాలన్నింటా ఈ పంటే ప్రధానమైనది.

హైదరాబాదు, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలోతప్ప తెలంగాణా ప్రాంతంలోని అన్ని జిల్లాలలో కూడా ఈపంట అత్యంత ముఖ్యమయినది.

వర్తమాన సంవత్సరంలో దాదాపు 84,45,900 టన్నుల ఉత్పత్తి జరిగింది. క్రితం సంవత్సరంలో జరిగిన ఉత్పత్తికన్న ఈపేడు 4 శాతం తక్కువయింది.

భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గం

లండన్‌లో నాలుగు రోజుల మకాం

లండన్, జూన్ 21

లోకసభ స్పీకర్ సర్దార్ హుకుమ్ సింగ్ రాజ్యసభ డిప్యూటీ చైర్‌మెన్ శ్రీమతి వాయిలెట్ ఆల్వా నేడు ఇచ్చటికి ప్యారిస్ నుండి వచ్చారు. వీరు నాలుగు రోజులుంటారు. లండన్‌లోని కామన్‌వెల్తు పార్లమెంటరీ అసోసియేషన్ మేనేజిమెంట్ సబ్ కమిటీ సమావేశానికి సర్దార్ హుకుమ్ సింగ్ హాజరవుతారు. లండన్ యొక్క లార్డు మేయర్ భారత రాష్ట్రపతికి ఇచ్చే విందులో పాల్గొంటారు.

ఆదివారం నాడు సర్దార్ హుకుమ్ సింగ్ న్యూయార్కు వెళ్ళుతారు.

ఢిల్లీకి కొద్దిపాటి భూకంపపు తాకిడి

న్యూఢిల్లీ, జూన్ 21

నేటిరాత్రి 1-50 గంటలకు ఢిల్లీకి కొద్దిపాటి భూకంపపు తాకిడి తగిలింది.

ప్రకటన

శ్రీ దినకర్‌రావు దేశ్‌ముఖ్ అడ్వొకేట్, కాచిగూడవారిని గవర్నమెంటు హైదరాబాద్ నగరమునకు మరియు హైదరాబాద్ జిల్లాకు కోర్టులలో దస్తావేజులు మొదలగు కాగితములను ముద్రవేసి స్థిరపరచు అధికారిగా గవర్నమెంటు వారు నియమించినారని యిందుమూలముగా సమస్త జనులకు తెలియజేయడమైనది. వీరు సుల్తాన్ బజారులో ప్రకాష్ గిరిజి కోఠి ఎదురుగాఉన్న బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రక్క భవనంలో 24-6-1963 తేదీనుండి సదరు పదవిని నిర్వహించెదరు.

28-6-63 శుక్రవారం గొప్ప విడుదల

అత్యద్భుత సన్నివేశములు, శ్రావ్యమైన పాటలతో ప్రేక్షకుల నానందసముద్రం.

రే ఖా చిత్రా వారి:

"కోబ్రా గర్ల్"

(ఈస్ట్‌మన్ కలర్)



తా: రాగిణి, మహిపాల్, లివారి, ఉల్లాస్, మారుతి, సుందర్, పోనీమోతి.

దర్శకత్వం: నానాభాయ్‌భట్.

సంగీతం: త్రిపాఠి.

జమ్‌ఖుద్ మహల్ - హైదరాబాద్ మినర్వా- సికింద్రాబాద్

మోహన్— పారంగాబాద్. —ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేడే ఉ॥ 11-0 గం॥ బ్రహ్మాండమైన విడుదల

మానవనైజము మహోన్నతంగా చిత్రించబడిన ఆకర్షణీయ కుటుంబ గాథ

ఆశ్చర్యము, ఆనందము, వినోదము నిచ్చు చిత్రం

చిత్రకళా సమర్పించు:

కానిస్టేబుల్ కూతురు (తెలుగు)

తా॥ కృష్ణకుమారి, జగ్గయ్య, కాంతారావు, బాలసరస్వతి, గుమ్మడి, రమణారెడ్డి.

దర్శకత్వం: తాపీ చాణక్య.

దీపక్ హైద్రాబాదు — రాజేశ్వర్ సికింద్రాబాదు

రెండు థియేటర్లలో నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 11-0, 2-30, 6-0, 9-30 గం.

మరియు రామా- వరంగల్

—చిత్రలోక్ విడుదల.

నేటి రాత్రి

జానీవాకర్ మిమ్ముల కడుపుబ్బ నవ్విస్తాడు

హెలెన్ ఆకర్షణీయ నృత్యములు:

ఎస్. దత్తా శ్రావ్యమైన సంగీతం కని విని ఆనందించండి

సి. ఎల్. కపూర్స్:

సచ్చే మోతి

దర్శకత్వం: టీమీబేడి సంగీతం: ఎస్. దత్త

రిలీస్: సహీర్

తా: జలీన్, సురేష్‌పురి, సులోచన, జీవన్, మన్‌మోహన్‌కృష్ణ, పమ్మి, గోపీకృష్ణ, నాజ్, హెలెన్, టున్‌టున్, జానీవాకర్

లిబర్టీ బషీర్‌బాగ్, హైదరాబాద్ — ప్రకాశ్ మంగల్‌హాట్, హైదరాబాద్

రెండు థియేటర్లలో

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మినర్వా- సికింద్రాబాద్

నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల

శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం పంపెని వారి

అమ్మమాటలు

'మే' నెలలో విడుదల

ఎన్ టి రామారావు కాంతారావు రేలంగి మిక్కిలినేని పెరుమాళ్లు కృష్ణకుమారి రాజసులోచన కన్నాంబ గిరిజ ఋష్యేంద్రమణి

కథ సముద్రాల జూనియర్ దర్శకత్వం కె. వి. నాగభూషణం సంగీతం ఘంటసాల

శక్తిండియా రిలీజ్

కమల్ అలంకార్

నేడు, రేపు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30 గం.

—ఈస్టిండియా రిలీజ్.

Edited Printed and published by N. Narotham Reddy M. A., for the Golkonda publication Ltd. at Golkonda Printingpress Hyderadad (A. P)